ANDHRA JYOTI Vijayawada, Regd. No. H 543 ★★★ Telephone 1343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

మేనేజింగ్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

భూగర్భంలో పంటెన
ఉత్తర సముద్రాన్ని, బాల్టిక్ సముద్రాన్ని కలిపే కాలువను దాటడానికి కాలువ అడుగునుంచి 135 అడుగుల సొరంగ మార్గాన ఎక్స్‌లేటర్లను అమర్చడం జరిగింది. విద్యుత్ యంత్రాల సహాయం చేత, టెలివిజన్ కెమెరాల పర్యవేక్షణ చేస్తూ నిర్వహిస్తున్న ఈ ఎక్స్‌లేటర్ల సాయంతో అటునుంచి ఇటు నుంచి ఒకేసారి ఎనిమిదివేల మంది కాలువను దాటవచ్చు. (యు పి యస్.)

సంపుటి 6 :: సంచిక 278 | విజయవాడ, ఏప్రిల్ 12, 1966 మంగళవారం | 6 పేజీలు :: 10 పైసలు

నేపాల్ ప్రధాని సూర్యబహదూర్ థాపాకు ఢిల్లీ ఘనస్వాగతం

రెండు దేశాలమధ్య సహకారం మరింత బలపడడానికి ఈ పర్యటన తోడ్పడగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆశాభావం

ఉభయులకు ఆసక్తికరమైన అంశాలపై భారతీయ నాయకులతో చర్చలు జరపగలనని థాపా వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11—

నేపాల్ ప్రధాని థాపా, ఆయన సతీమణి ఇండియాలో 17 రోజుల పాటు పర్యటించే విమిత్తం నే డిక్కడకు వచ్చారు

శ్రీ థాపాకు ప్రధాని ఇందిరా గాంధి పాలం విమానాశ్రయంలో స్వాగతం చెబుతూ రెండు దేశాలమధ్య "చరిత్రాత్మకమైన మైత్రి"ని గురించి ప్రస్తావిస్తు ఈ పర్యటనవల్ల రెండు దేశాల మధ్య సహకారం మరింత బలపడగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

తమకు చక్కని స్వాగతం చెప్పినందుకు శ్రీ థాపా ఇందిరాగాంధికి కృతజ్ఞత తెలియజేస్తూ తన పర్యటనలో భారత నాయకులను కలుసుకొని రెండుదేశాలకు అసక్తికరమైన అంశాలనుగురించి చర్చించడానికి అవకాశం కలిగినందుకు తాను హర్షిస్తున్నానని అన్నారు

భారతీయ నాయకులతో వ్యక్తిగత సంబంధాలు అభివృద్ధిపరచుకోవడం తనకు సంతోషకరమని ఆయన చెప్పారు.

పాలం విమానాశ్రయంలో నేపాల్ ప్రధాని, ఆయన బృందానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణ సింగ్, ఇట్మంగులో భారత రాయబారి శ్రీ శ్రీనివాసరాయన్, దౌత్య ప్రతినిధులు స్వాగతం చెప్పారు.

ప్రధాని థాపా బృందంచెంత విదేశాంగ ఆర్థికశాఖలకు చెందిన ముగ్గురు ఉద్యోగులు కూడా వున్నారు.

శ్రీ థాపా విమానం నుంచి క్రిందకు దిగుతుండగా ఆయనను పుష్పమాలాలంకృతుని చేశారు.

విమానాశ్రయంలో లాంఛనాలు ముగిసిన తర్వాత శ్రీ థాపా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వెంటరాగా కారులో రాష్ట్రపతి భవనానికి వెళ్ళారు.

శ్రీమతి గాంధి తన స్వాగతోపన్యాసంలో నేపాల్ మిత్రులకు ఇండియా ఎల్లప్పుడూ సంతోషంతో స్వాగతం చెప్పగలదని, ఇటీవలనే రాజు మహేంద్రకు స్వాగతంచెప్పే అవకాశం ఇండియాకు లభించినదని శ్రీమతి గాంధి అన్నారు.

"మా విశ్వవిద్యాలయాలకి చెందిన ఒక ప్రముఖ విద్యార్థికి స్వాగతం చెప్పడానికి భారతీయులు గర్విస్తున్నారని అమె అన్నారు

శ్రీ థాపా తమ సమాధానంలో నేపాల్ ప్రభుత్వం, ప్రజల శుభాకాంక్షలను ఇండియాకు తెలియజేశారు. రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు, భారతప్రజలకు రాజు మహేంద్ర నుంచి ప్రత్యేక సందేశం తీసుకొనివచ్చినట్టు ఆయన చెప్పారు,

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మృతి వల్ల ఇండియాకు వాటిల్లిన గొప్పనష్టం పట్ల నేపాల్ ప్రజల సానుభూతిని కూడా ఆయన తెలియజేశారు.

ఇండియలో తన పర్యటన పరస్పర సుహృద్భావానికి, సహకారానికి తోడ్పడగలదన్న ఆశాభావాన్ని శ్రీ థాపా వెలిబుచ్చారు.

ఇందిరా గాంధితో చర్చలు

నేపాల్ ప్రధాని సూర్య బహదూర్ థాపా నేడు ప్రధాని ఇందిరా గాంధిని కలుసుకున్నారు.

ఉభయుల సంభాషణలు గంటకు పైగా జరిగాయి.

ఢిల్లీ వచ్చిన కొద్దిసేపు తర్వాత థాపా రాజఘాట్, శాంతి వనాలకు వెళ్ళి గాంధీ నెహ్రూల సమాధులను సందర్శించారు.

లోకంతీరు

"అరలు నన్ను అరిగితే, ఇంటిఅద్దె, అలవెన్సు మీ నాన్న ఇవ్వాలి."

అమెరికా అంతరిక్ష పరిశోధనాలయ ప్రయోగ వైఫల్యం

వాషింగ్టన్, ఏప్రిల్ 11— అయిదు కోట్ల విలువగల అమెరికన్ "ఉపగ్రహ అగోళ పరిశోధనాలయం"లో విద్యుత్ ప్రసారం విఫలం కావడం వల్ల దానితో చేయదలచిన పరిశోధనలను నిలిపి వేసినట్టు నిన్న రాత్రి ప్రకటించారు.

అమెరికా ఈ అగోళ పరిశోధనాలయాన్ని క్రిందటి శుక్రవారంనాడు అంతరిక్షంలోకి ప్రయోగించింది.

ఈ "లేబొరేటరీ" నిష్ప్రయోజక మైనదని అమెరికా రోదసీ పరిశోధన సంస్థ అభిప్రాయపడింది.

ఆహార క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్న నేపాల్‌కు వెంటనే అయిదువేల టన్నుల అమెరికా గోధుమలను సప్లయి చేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించినట్టు ఢిల్లీ వార్త.

తుంబా కేంద్రంలో ప్రయోగించిన రాకెట్ల వైఫల్యం

దర్యాప్తు జరుపుతున్నట్టు లోకసభలో మిస్ మహిషి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— తుంబా ప్రయోగ కేంద్రంలో రాకెట్లు "సరిగా పనిచేయకపోవడాన్ని"గురించి దర్యాప్తు జరుగుతున్నదని ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి మిస్ సరోజినీ మహిషి నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ విభూతిమిశ్రా. మరికొంతమంది అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఇప్పటివరకు తుంబా కేంద్రం నుంచి 25 రాకెట్ల ప్రయోగించడం జరిగినదని అమె తెలియజేశారు. వీటిలో 22 ఆధ్ పేలోడ్ రాకెట్లు కాగా మూడు "ఇన్‌స్ట్రుమెంట్" రాకెట్లో, వాటిలో ఒక "బాడీ" రాకెట్, మూడు "ఇన్‌స్ట్రుమెంట్" రాకెట్లు విఫలమైనవని ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించలేక పోయినవని అమె అన్నారు.

ఈ రాకెట్లు సరిగా పనిచేయకపోవడానికి గల కారణాలనుగురించి వాటిని తయారు చేసిన అమెరికన్ సంస్థలలో దర్యాప్తు జరుపుతున్నట్టు మిస్ సరోజిని వెల్లడించారు. కారణాలు తెలిసినతర్వాత లోపాలను తొలగించడానికి తగిన చర్యలు చైకొనగలమని అమె అన్నారు.

నాగసమస్యపట్ల భారతప్రభుత్వ వైఖరి

ఢిల్లీలో జరుగుతున్న రాజకీయ చర్చలలో ప్రధాని ఇందిర స్పష్టంచేసినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11—

నాగభూమి సమస్యపై నేడు భారత ప్రభుత్వానికి, నాగ అజ్ఞాత ప్రతినిధి వర్గానికి మధ్య ప్రారంభమైన రాజకీయ చర్చలలో ఈ సమస్యపై ప్రభుత్వ వైఖరిని ప్రధాని స్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

నేడు సుమారు గంటసేపు జరిగిన సంభాషణలలో ప్రధాని ఇందిరా గాంధి, నాగ ప్రతినిధివర్గం నాయకుడు సువై మినహా ఇరువురెవ్వరూ హాజరుకాలేదు.

వీరిరువురిమధ్య చర్చలు రేపు కూడా కొనసాగుతాయి.

నాగభూమి భారతయూనియన్‌లో అంతర్భాగంగా ఉండాలన్నవి మౌలిక సూత్రం పైనవే ఎటువంటి పరిష్కారమైనా జరగనలసి వుంటుందని ప్రధాని ఈ చర్చలలో నాగప్రతినిధులకు స్పష్టం చేయగలరని అధికారవర్గాలవారు లోగడ సూచించారు.

అజ్ఞాత నాగనాయకులకు. భారత ప్రభుత్వానికి, నాగ కాంటిన్‌మెంటు సభ్యులు హాజరుకాకుండా చర్చలు జరగడం ఇదే ప్రథమం.

నేషనల్ డెమొక్రాట్స్ ఆధ్వర్యాన వివిధ ప్రతిపక్షాల సమావేశం

ఈ నెల 29న హైదరాబాద్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11— వివిధ ప్రతిపక్షాల నాయకుల సమావేశం ఈ నెల 29 వ తేదీన సాయంత్రం 4.30 గంటలకు శాసన సభ భవనంలోని నేషనల్ డెమొక్రాట్స్ పార్టీ గదిలో జరుగుతుంది.

నేషనల్ [illegible] నాయకులు శ్రీ [illegible] ప్రతిపాదన మేరకు ఒక సర్క్యులర్‌లో ఈ విషయాన్ని అన్నారు.

"గత మూడు జనరల్ ఎన్నికలలోమనం మన సొంతఎన్నికల ప్రణాళికలమీద పడిపోగా పోటీచేసిన కాంగ్రెసును అధికారం నుంచి దించలేకపోయాము. ఫలితంగా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని స్థాపించడంలో విఫలమయ్యాము. అందువల్ల మనందరం ఎన్నికల ప్రణాళికమీద అభ్యర్థులను నిలబెట్టడానికి అంగీకరించే వక్షంలో ప్రజలలోమన పట్ల విశ్వాసం పెరగడానికి సరైన ఎత్తావరణాన్ని కలిగించిన వారమవుతాము ఈ విధంగా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని స్థాపించడానికి కావలసిన బలాన్ని సంపాదించగలం"

అమెరికన్ పనిత ప్రతిభ

ఒంటరిగా విమాన ప్రయాణం చేయడంలో కొత్త రికార్డు

కొలంబస్, ఏప్రిల్ 12— అమెరికా "విమాన స్రవంతి" శ్రీమతి మేరీ ఎర్హార్డ్ ఆగకుండా విమానంలో ఒంటరిగా ప్రపంచయాత్ర జరిపిన తొలిగా అగ్రగణ్యురాలైంది. ఆమె హోనోలులూ నుంచి కొలంబస్ వరకు 4 550 మైళ్ళ ప్రయాణంచేసి కొత్త ప్రమాణాన్ని స్థాపించింది. ఆమె యాత్రకు మొత్తం 31 గంటలు పట్టింది.

1938 లో మ్యూరియల్ రిచర్డ్ శ్రీమతి విమాన ప్రయాణంలో అగ్రస్థానాన్ని పొందారు. వారు 8,6 6 మైళ్ళ యాత్ర జరిపారు.

పాకిస్తాన్‌కు చైనాచే టాంకుల సరఫరా

శ్రీ స్వర్ణసింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— పాకిస్తాన్‌కు చైనా 51 టాంకుల సరఫరా చేయడం [illegible] కేలాకిలమీటరుకు మరొక నిదర్శనగా భారత ప్రభుత్వం [illegible] వ్యవహరించిందని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ [illegible] లోకసభలో చెప్పారు.

[illegible] ఎదుర్కొనడానికి ప్రభుత్వం [illegible] వర్యలను [illegible] అయన అన్నారు.

శ్రీశైలంప్రాజెక్టువద్ద కాఫర్ డామ్ నిర్మాణం

నెలాఖరుకు పూర్తికాగలదని శ్రీ జి. ఎ. నరసింహారావు ప్రకటన

నీటి ఊటసమస్యను పరిష్కరించడంలో ఇంజనీర్లు కృతకృత్యులైనారని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 11—

శ్రీశైలం వద్ద కృష్ణానదిపై కాఫర్ ఆనకట్ట నిర్మాణంలో సమస్యగా తలెత్తిన నీటి ఊటసమస్యను ఇంజనీర్లు జయప్రదంగా పరిష్కరించగలిగారని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ శ్రీ జి ఎ నరసింహారావు నే డిక్కడ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

ఇటీవలనే అప్రాంతం సందర్శించివచ్చిన శ్రీ నరసింహారావు శ్రీశైలం దిగువ కాఫర్ ఆనకట్ట నిర్మాణం ఈ నెలాఖరుకు పూర్తి కాగలదన్న విశ్వాసాన్ని వెలిబుచ్చారు.

46 అడుగుల ఎత్తు, 54 అడుగుల వెడల్పుగల 11 కాంక్రీట్ బ్లాక్స్‌లో మూడింటి నిర్మాణం ఈవరకే పూర్తిఅయినదని ఆయన అన్నారు.

వచ్చే ఏడాది దిగువ భాగాన కాఫర్ ఆనకట్ట నిర్మాణాన్ని ప్రారంభించినప్పుడు కూడా ఇంజనీర్లు ఇట్టి సమస్యనే ఎదుర్కొనవలసివుండవచ్చునని ఆయన అన్నారు ఈ దృష్టితో వారు దిగువ ప్రవహించే నీటిని గురించిన సమాచారాన్ని ఆనకట్ట నిర్మాణానికి కావలసిన సామగ్రిని వారు సేకరించడం జరిగినదని శ్రీ నరసింహారావు తెలియజేశారు.

త్రవ్వకం సామగ్రి, పంపులు దిగుమతి చేసుకోవడానికి కేంద్రప్రభుత్వం రూ. [illegible] మొత్తం విదేశమారక ద్రవ్యాన్నికూడా ఇవ్వలేదని, ఎగువ కాఫర్ ఆనకట్ట నిర్మాణానికి దేశంలో తయారయిన సామగ్రితోటే పూర్తి కాగలదని శ్రీ రావు అన్నారు. వాటితో ఆంధ్ర ఇంజనీర్లు ప్రతిభావంతంగా పని చేశారని ఆయన ప్రశంసించారు.

వచ్చే ఏడాది దిగువ కాఫర్ ఆనకట్ట నిర్మాణానికి త్రవ్వకం యంత్రాలు, పంపుల కోసం విదేశీమారక ద్రవ్యం అవసరం కాగలదని, దానికి కోసం తిరిగి కృషి చేయగలమని ఆయన అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టువద్ద ఈ నాడు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య సిమెంటు కొరత అని శ్రీ నరసింహారావు చెప్పారు.

విద్యుచ్ఛక్తి కోతవల్ల సిమెంటు ఫ్యాక్టరీలు సగం కోటాలను కూడా సరఫరా చేసే స్థితిలో లేవని ఆయన చెప్పారు.

అందువల్ల దక్షిణాది సిమెంట్ ఫ్యాక్టరీలనుంచి సిమెంట్ కొనుగోలు చేయవలసి వుంటుందని ఆయన అన్నారు. ప్రాజెక్టువద్ద విద్యుచ్ఛక్తి సరఫరాను అప్పుడప్పుడు నిలిపివేయడంవల్ల రాత్రింబవళ్ళు జరిగే పనికి అంతరాయం వాటిల్లుతున్నదనికూడా శ్రీ నరసింహారావు చెప్పారు. విద్యుచ్ఛక్తి కోతనుంచి ప్రాజెక్టును మినహాయించాలని తాను ప్రభుత్వాన్ని కోరగలనని ఆయన తెలియజేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి ప్రస్తావిస్తూ అక్కడి జరుగుతున్న పనులు సంతృప్తికరంగా [illegible]

నాగార్జునసాగర్ నీరు జూలై 15 వ తేదీ నాటికి 583 చదరపు మైళ్ళ విస్తీర్ణం కాలువన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు

పోలీసులు సమయస్ఫూర్తితో జోక్యం కలిగించుకోవడంవల్ల మాదురై సమీపానగల విలాంగుడి అను గ్రామంలో చేయబడ్డుకు-హక్కుపై ఇరువర్గాల మధ్య కొట్లాట నివారితమైంది.

అమెరికా అంతరిక్ష పరిశోధనాలయ ప్రయోగ వైఫల్యం

వాషింగ్టన్, ఏప్రిల్ 11— అయిదు కోట్ల విలువగల అమెరికన్ "ఉపగ్రహ అగోళ పరిశోధనాలయం"లో విద్యుత్ ప్రసారం విఫలం కావడం వల్ల దానితో చేయదలచిన పరిశోధనలను నిలిపి వేసినట్టు నిన్న రాత్రి ప్రకటించారు.

అమెరికా ఈ అగోళ పరిశోధనాలయాన్ని క్రిందటి శుక్రవారంనాడు అంతరిక్షంలోకి ప్రయోగించింది.

ఈ "లేబొరేటరీ" నిష్ప్రయోజక మైనదని అమెరికా రోదసీ పరిశోధన సంస్థ అభిప్రాయపడింది.

చౌకగా ఎరువుల సరఫరాకు ఏర్పాట్లు

ప్రభుత్వ నూతన విధానం లక్ష్యంపై లోకసభలో మంత్రి శ్రీ అలగేశన్ వివరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 11—

దిగుమతి చేసుకున్న ఎరువులు, ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి అయిన ఎరువుల పంపిణీ, విడుదల విషయాలలో తగు రీతిగా వ్యవహరించడం ద్వారా ప్రైవేటు రంగంలో ఎరువులను ఉత్పత్తి చేసే వారు రైతుల నుంచి ఎక్కువ ధరలను గుంజుకునే అవకాశం లేకుండా ప్రభుత్వం చేయగలదని పెట్రోలియం రసాయనాల శాఖ మంత్రి శ్రీ అలగేశన్ నేడు లోకసభలో హామీ ఇచ్చారు.

తన మంత్రిత్వశాఖ బడ్జెట్ పద్దులపై సభలో జరిగినచర్చకు జవాబిస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త ఎరువుల విధానాన్ని శ్రీ అలగేశన్ గట్టిగా సమర్థించారు.

ఈ కొత్త ఏర్పాట్లక్రింద ప్రస్తుతంవున్న ధరల కంటే తక్కువ ధరలకే ఎరువులు రైతులకు లభించగలవని ఆయన అన్నారు.

ఎక్కువగా ఎరువులు లభ్యమయ్యేటట్టు చూడడం, ధరల తగ్గింపు, సకాలంలో ఎరువులను అందించడం లక్ష్యంగా ఈ నూతన విధానం రూపొందించబడినట్టు పేర్కొన్నారు.

ఈ కొత్త విధానాన్ని విమర్శిస్తూ సభ్యులు లేవనెత్తిన అంశాలకు ఆయన సవివరంగా జవాబిచ్చారు. విదేశీ కంపెనీలకు ధరలను నిర్ణయించే స్వేచ్ఛనివ్వడంపై వచ్చిన విమర్శలకు కూడా జవాబిచ్చారు.

ఎరువుల అవసరమూ కూడా అన్నది సమస్యకాదని, ఎంతకాలం మనం విదేశాలపై ఆహారానికి ఆధారపడి వుండాలన్నదే సమస్య అని ఆయన అన్నారు.

అధికాహారోత్పత్తికి ఎరువులు కీలకమైనవని, ఇండియాకు ఎరువుల అవసరంలేదన్న శ్రీ కె. డి. మాళవీయవాదంతో తాను పూర్తి విభేదించాలనని అలగేశన్ స్పష్టం చేశారు.

తమ తమ రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులు చాలడంలేదన్న ఫిర్యాదులు అనుదినం రాష్ట్రాలనుంచి వస్తున్నాయని, కొత్త ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణానికి అనుమతించవలసిందిగా రాష్ట్రాలు కోరుతున్నాయని ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాలకు జొన్నల ఎగుమతి

సహకార సంఘాల ద్వారానే జరగాలని ప్రభుత్వ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11— ఇతర రాష్ట్రాలకు పంపించే జొన్నలు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాలద్వారా పంపడం జరుగుతుందని, ఇదికాక వేరే ఏర్పాట్లకు అనుమతించడం జరగదని రాష్ట్రప్రభుత్వం నేడు పునరుద్ఘాటించింది.

వ్యాపారస్థులు తమ నిల్వలను ఎగుమతి చేసుకోడానికి పర్మిషన్ ఇవ్వించవలసిందిగా కోరిన సందర్భంలో ఈ విషయం స్పష్టపరచబడింది. అలాంటి నిల్వలను [illegible] దానికి విరుద్ధంగా [illegible] సహకార సంఘాల ద్వారా అమ్మే ఏర్పాటు జరుగుతాయని అధికారులలో తెలియజేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో సహకార మార్కెటింగ్ సంఘాలు అదనంగా ఉన్న జొన్నధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరలు పరికరం కొంటుంది. ఇతర రాష్ట్రాలకు వీటిని ఎగుమతిచేసే ఏర్పాటు కోపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్‌ద్వారా జరుగుతుందని ఈ ప్రకటనలో తెలియజేశారు.

అసిఫ్‌నగర్‌లో కొట్లాట : 14 మంది అరెస్ట్

హైదరాబాద్, ఏప్రిల్ 11— గతరాత్రి అసిఫ్‌నగర్ ప్రాంతంలో జరిగిన కొట్లాట సందర్భంలో పోలీసులు 14 మందిని అరెస్ట్ చేశారని నే డిక్కడ తెలిసింది.

రెండు వర్గాలమధ్య జరిగిన పెద్దకొట్లాట పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది. ఈకొట్లాటలో పదిమందికి కొద్దిగా గాయాలు తగలడం, ఒకనికి తలమీద పెద్ద గాయం తగలడం సంభవించింది. తలమీదగాయం తగిలిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చారు.

ఒక వ్యక్తి పవిత్రస్థలాన్ని అపవిత్రం చేసినందుకు మరొకవ్యక్తి మందలించాడు దానిమీద కత్తిగాదా బయలుదేరింది, అతనికి బాగా కోపంవచ్చింది. తరువాత మాటలు పెరిగాయి.

వారు అక్కడినుంచి వెళ్ళిపోయి కొద్ది నిమిషాలలో తిరిగివచ్చారు. రెండు వైపుల పెద్దసంఖ్యలో ఒలాన్ని కూడగట్టుకొని వారు అక్కడికి వచ్చారు

రెండువర్గాలు ఒకరిమీదకు ఒకరు రాళ్ళు విసరుకోవడంలో రెండుకాళ్లు, ఒక ప్రక్కన వ్యక్తి గాయపడ్డాయని తెలుస్తున్నది.

ఈ విషయాలన్నింటిని ఇంకా విచారణ జరుగుతున్నది. కేంద్ర నేర వ్యవహారశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ రామచంద్రరావు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ భాస్కర్ అల్లూ ఈ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఈ విషయంలో ఇంకా కొందరిని అరెస్ట్ చేయడం జరుగుతుందని అనుకుంటున్నారు.

గొట్టిపాటి బ్రహ్మయ్యకు 14 వ తేదీన ఖమ్మంలో పౌరసన్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 11— శాసనమండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యకు ఈనెల 14 వ తేదీన ఖమ్మంలో పౌరసన్మానం జరుగుతుంది 13 వ తేదీ సాయంత్రం శ్రీ బ్రహ్మయ్య ఇక్కడనుంచి బయలుదేరి ఖమ్మం వెళతారు. భద్రాచలం వెళ్ళి ఖమ్మం జిల్లా ప్రాంతాలలో పర్యటించి శ్రీ బ్రహ్మయ్య 17 వ తేదీకి రాజధానికి తిరిగి వస్తారు.

మే 3 వ తేదీన తిరిగి రాజ్యసభ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— రాజ్యసభ వచ్చే సమావేశం మే మూడవ తేదీన కొనసాగనున్నదని తెలుస్తున్నది. ఈ సమావేశం మే 16, 17 తేదీలవరకు జరుగుతుంది

మే 13 వ తేదీతో ముగియనున్న లోకసభ బడ్జెటు సమావేశం ప్రస్తుత సూచనల ప్రకారం 14 వ తేదీ వరకు జరుగవచ్చు.

రాజధానిలో పంపిణీచేసే బియ్యంపై అమ్మకంపన్ను రద్దు

— ధాన్యాల కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 10—

జంటనగరాలలో పంపిణీ చేసే బియ్యంపై విధిస్తున్న అమ్మకం పన్నును రద్దు చేయడానికి ఆహారధాన్యాల కార్పొరేషన్ నిర్ణయించింది.

ప్రస్తుతంక్వింటాల్‌కు రెండురూపాయల చొప్పున కార్పొరేషన్ అమ్మకం పన్ను వసూలుచేస్తున్నది.

రేషనింగు శాఖ డైరెక్టర్ శ్రీ [illegible] నేడు ఈ విషయాన్ని వెల్లడించి, రాజధానిలో రేషన్ షాపులకు సరఫరాచేసే గోధుమ పదార్థాలపై అమ్మకంపన్ను రద్దుకు కూడా ధాన్యాల కార్పొరేషన్ ఆమోదించినట్టు శ్రీ [illegible] పేర్కొన్నారు.

ఈ అమ్మకం పన్ను [illegible] కొనసాగుతూ [illegible] దుకాణాలవారు చెల్లించారు.

[illegible] అమ్ముకున్న బియ్యంపై ప్రభుత్వం అనుమతించే లాభాన్ని క్వింటాల్‌కు మూడు రూపాయల వరకు [illegible] కూడా వీరు కోరుతున్నారు. ఈ కోర్కెను కూడా ప్రభుత్వం ఆమోదించినట్టు శ్రీ [illegible] అన్నారు.

బియ్యం సంచులను తమకు ఖరీదు లేకుండా ఇవ్వాలన్న రేషన్ షాపుల వారి కోర్కెనుకూడా రేపు ఎత్తివేయడం జరగుతుందని ఆయనఅన్నారు. ప్రస్తుతంతంచులకు ఒక్కొక్క దానికి 175 పైసలు వసూలు చేయడం జరుగుతున్నది.

కిరసనాయిల్‌ను కూడా రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయించే సమస్య ప్రభుత్వ పరిశీలనలో వున్నదని ఆయన అన్నారు.

శ్రీ పి. సి. సేన్ ఆరోగ్యంమెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— నిన్న ఇక్కడ [illegible] పశ్చిమ బంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌కు అయాసం, నీరసం తగ్గుముఖం పట్టినట్టు నేడు రాష్ట్రపతి అధికారి తెలియజేశారు.

శ్రీ సేన్ నిన్న బాగా నిద్రపోయారని, ఆయన ఎరిస్థితి మెరుగుపడిందని ఆయన చెప్పారు.

శ్రీ సేన్ వైద్య పరీక్ష రెండు, మూడు రోజులలో పూర్తి అవుతుందని, తర్వాత ఆయన ఆసుపత్రినుంచి విడుదల అవుతారని ఆయన తెలిపారు.

1966 ఏప్రిల్ 12 మంగళవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
చైత్ర బహుళ సప్తమి
సప్తమి : ఉ॥ 10.07 పూర్వాషాఢ : సా॥ 6.26
వర్జ్యం : రా॥ 3.16 నుంచి 5.12 వరకు

1966 ఏప్రిల్ 13 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
చైత్ర బహుళ అష్టమి
అష్టమి : మ॥ 11.57 ఉత్తరాషాఢ : రా॥ 8.58
వర్జ్యం : రా॥ 1.27 నుంచి 3.15 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ముఖ్యమంత్రుల నిర్ణయాలు

ఆహార సమస్యను చర్చించడానికి ముఖ్యమంత్రులు ఢిల్లీలో సమావేశం కావడం ఇది మొదటిసారి కాదు. వారి సమావేశం జరిగినప్పుడెల్లా ఆహారసమస్య చర్చకు వస్తూనే వుంటుంది. వచ్చినప్పుడెల్లా, ఆహారోత్పత్తిని అధికంచేయడానికి శపథం పట్టడమో, లేక వైఫల్యానికు బాధ్యత తమది కాదని మరొకరి మీదికి నెట్టివేయడమో పరిపాటి.

మొన్న మరొకసారి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఢిల్లీలో సమావేశమైనారు. అయితే దీనికి, ఇదివరకటి సమావేశాలకు తేడా వున్నది ఈసారి సమావేశంలో కొన్ని ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకొనడం, వాటి అమలుకు బాధ్యత ఎవరెవరిదో స్పష్టంగా నిర్వచించడం, దానికి వ్యవధిని నిర్ణయించడం జరిగింది.

ముఖ్యమంత్రుల నిర్ణయాలలో మొట్టమొదటగా పేర్కొనవ సేది 1966-67 సంవత్సరానికి ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ణయించడం. అయితే ఈ వ్యవధి సుదీర్ఘమైనది. ఆ వ్యవధిలో ఎట్టి మార్పులు, అవాంతరపరిణామాలు జరుగుతాయో ఎవరూ చెప్పలేరు. చతుర్థ ప్రణాళిక అంతానికి పన్నెండు న్నర కోట్ల టన్నుల ధాన్యాలు ఉత్పత్తి కావాలని స్థూలంగా నిర్ణయం జరిగినమాట నిజమే. కాని, ఆ లక్ష్యం పెద్దది, వ్యవధి పెద్దది; దాని అమలులో పెక్కు ఇబ్బందులుంటాయి. అందుచేత ఆ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని మరొక ఏడాదిలో సాధించవలసిన లక్ష్యాన్ని నిర్ణయించడం, దానికి బాధ్యతలను నిర్వచించడం జరిగింది. ఇది చాలా మంచిపని.

1966-67 సంవత్సరంలో ఉత్పత్తి కావలసిన వేర్వేరు రకాల ఆహారధాన్యాలు 9కోట్ల 70 లక్షల టన్నులు. ఈ ఉత్పత్తిని సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక వ్యూహాన్ని రచించాయి. దీనిప్రకారం, మొత్తం 60 లక్షల ఎకరాలలో ఎక్కువ దిగుబడి నిచ్చే విత్తనాలను వేస్తారు. ప్రతి రాష్ట్రంలో కేంద్రప్రభుత్వం అయిదు వేల ఎకరాల విస్తీర్ణంలో విత్తనాల క్షేత్రాన్ని నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అయిదేసి వందల ఎకరాలలో అట్టి క్షేత్రాలను నిర్వహిస్తాయి.

అంతేకాదు; మేలిరకం విత్తనాలను ఉపయోగించే 60 లక్షల ఎకరాలలో ఏ రాష్ట్రం వాటా ఎంత, ఏ రాష్ట్రంలో ఏయే బ్లాకులను వాటికి కేటాయించాలి మొదలైన వివరాల వరకు నిర్ణయాలు జరిగాయి. తగినంతగా ఎరువులను సప్లయిచేసే బాధ్యతను కేంద్రం స్వీకరించింది. లక్ష్యాలను ఏ విధంగానైనా సరే సాధించే బాధ్యతను రాష్ట్ర ముఖ్యమంత్రులు స్వీకరించారు. ఈ బాధ్యతలను సవివరంగా, సమగ్రంగా, ఎక్కడా అనుమానాలకు తావు లేకుండా స్పష్టీకరిస్తూ కేంద్రం, రాష్ట్రాల మధ్య ఒక "ఒడంబడిక" కూడా జరగాలని ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంచేసిన సూచనను అందరు అంగీకరించారు. ఇదివరలో ఆహారం ఉత్పత్తిలో, సరఫరాలలో వైఫల్యం సంభవించినప్పుడెల్లా ఆయా రాష్ట్రాలు కేంద్రాన్ని నిందించడం, కేంద్రం రాష్ట్రాలను నిందించడం జరుగుతూ వచ్చింది. ఇకపై అట్టి నిందారోపణలకు ఆస్కారం లేకుండా బాధ్యతలను విభజించుకొనడం, వాటిని క్రోడీకరించడం జరిగిందన్నమాట.

ముఖ్యమంత్రులను ఉద్దేశించి ప్రధాని ఇందిరా గాంధి చెప్పినట్టు, ఇప్పుడు మనకు ఇతరదేశాలు చేస్తున్న ఆహార సహాయం తాత్కాలికమైనది. ఇదికూడా మనం మన ఆహార సమస్యను పరిష్కరించుకొనడానికి సమస్త చర్యలు గైకొంటున్నామని వాగ్దానం చేయడం మీదనే ఆధారపడి వుంది. మరి కొంది ఏళ్ళలో మనం ఆహార స్వయం సమృద్ధిని సాధించగలగడంపైనే విదేశాల సహాయం ఆధారపడివుంది. ఎల్లకాలానికి విదేశాల సహాయం మనకు లభించబోవడం లేదు. ఆ సహాయంపై ఆధారపడి మన ప్రయత్నాలలో ఏమాత్రం అలసత్వం చూపినా మనం నగుబాట్లపాలు కాకతప్పదు; అప్పుడు స్వతంత్ర జాతిగా మనుగడ సాగించే హక్కునుకూడా మనం సమర్థించుకొనడం కష్టమవుతుంది.

ఈ యేడాది అనుకోని అవాంతరంగా అనావృష్టి సంభవించి ఆహారపరిస్థితి విషమించినా, అంతకుముందు సంవత్సరంలో (1964-65లో) మన ఆహారోత్పత్తి ఇదివరకెన్నడు లేని ప్రమాణాన్ని (ఎనిమిది కోట్ల ఎనభై లక్షల టన్నులను) చేరుకున్నది. వచ్చేయేడు అనావృష్టి పునరావృత్తం కాకుండా, ఆధునిక పద్ధతులలో మనం తలపెట్టిన పథకాలు సక్రమంగా అమలు జరిగేపక్షంలో 9 కోట్ల 70 లక్షల టన్నుల లక్ష్యాన్ని సాధించడం కష్టంకాబోదు. చతుర్థ ప్రణాళిక అంతానికి స్వయం సమృద్ధిని సాధించాలన్న మన సంకల్పం నెరవేరడం 66-67 వార్షిక ప్రణాళిక జయప్రదం కావడంమీదనే ఆధారపడివుంది. దానికి తక్షణమే చర్యలు ప్రారంభం కావడం అవసరం.

లేబర్ పార్టీకి అగ్నిపరీక్ష

మొన్నటి బ్రిటిష్ ఎన్నికలలో అఖండ విజయాన్ని సాధించిన ప్రధాని విల్సన్‌కు—అందరు ఊహించినట్టుగానే—రొడీషియా సమస్య ఒక పరీక్షగానే పరిణమించింది.

బ్రిటన్ నుంచి, ప్రక్కనే వున్న జాంబియానుంచి పెట్రోలు సరఫరాలు ఆగిపోవడంతో రొడీషియాలో స్మిత్ ప్రభుత్వం గిజగిజ లాడుతున్నది. ఎక్కడ అందితే అక్కడినుంచి పెట్రోలును దిగుమతి చేసుకొనడానికి అది ప్రయత్నిస్తున్నది. పోర్చుగీస్ మొజాంబిక్‌లోని బీరా రేవు పట్టణం నుంచి దానికి పెట్రోలు సరఫరా జరుగుతున్నది.

కాగా, బీరా రేవు నుంచి రొడీషియాకు పెట్రోలును తీసుకువెళ్ళే నౌకలను అటకాయించే అధికారం తనకు కావాలని బ్రిటన్ చేసిన అభ్యర్థనను భద్రతాసంఘం మొన్న ఆమోదించింది. బీరా రేవు నుంచి రొడీషియాకు పెట్రోలును తీసుకువెడుతున్న ఒక గ్రీక్ నౌకను భద్రతాసంఘం తీర్మానం మేరకు బ్రిటన్ అటకాయించింది కూడా.

"పాము చావకుండా కర్ర విరగకుండా" బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న వెనుకటి విధానంతో దీన్ని పోల్చినప్పుడు కొంతమెరుగే ననడం నిజమే; రొడీషియాలో స్మిత్ ప్రభుత్వం శాంతికి భంగకరంగా వ్యవహరిస్తున్నదని భద్రతాసంఘం స్పష్టం చేయాలని బ్రిటన్ కోరడం ఈ సమస్యపై దాని వైఖరిలో మార్పుకు నిదర్శనమవడం కూడా నిజమే.

అయితే, బలప్రయోగం చేసి అయినా, రొడీషియాలోని స్మిత్ ప్రభుత్వాన్ని తొలగించివేయాలని ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు ఇ తవరకు చేస్తున్న ఆందోళనను ఇప్పటికీ బ్రిటన్ పెడచెవిని పెట్టడంవల్ల దానివైఖరి పూర్తిగా మారినట్టు భావించలేము.

రొడీషియాలో ప్రజలకు ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వానికి బ్రిటన్ ఇంకా అధికార ప్రదానం చేయకపోవడం కాబట్టి, అది న్యాయరీత్యా ఇప్పటికీ బ్రిటిష్ పరిపాలనలోని భూభాగమే. కాగా, తన మాటను ధిక్కరించి తమకు తాముగా అక్కడి స్వతంత్రత్వాన్ని ప్రకటిస్తే, బ్రిటన్ ఎందుకు మిన్నకున్నదో?

ఈ ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పడానికి కామన్సులో లేబర్ పార్టీకి మెజారిటీ లేకపోవడమే కారణమని ఇంతవరకు గుసగుసలాడుతున్నది. అయితే, ఇప్పుడు ఆ పార్టీకి పూర్తి మెజారిటీ లభించింది కాబట్టి, ఈ సమస్యపై అది ఇక కన్సర్వేటివ్‌ల దయా దాక్షిణ్యాలపై ఆధారపడనక్కర లేదు కాబట్టి, లేబర్ ప్రభుత్వం ఇకనైనా కరకుగా వ్యవహరించగలదా?

ప్రాసెస్
బ్లాకులు
హాఫ్‌టోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసి యివ్వగలము
ఎరువుకు స్థలం ఎదురుచూడక ప్రయత్నించి
ఆంధ్రజ్యోతి పో॥ బా॥ నెం. 234, విజయవాడ-2.

ఇండోనీసియా విదేశాంగనీతిలో మార్పు?

ఇండోనీసియా విదేశాంగ విధానాన్ని పునర్నిర్మించడానికి ప్రయత్నం జరుగుతున్నది. అయితే, సుకర్నోను ధిక్కరించడం రిపబ్లిక్ నిచ్చితికి దారితీయగలదని కొందరు ఇండోనీసియన్ రాయబారులు కొత్తవిదేశాంగ మంత్రి అదమ్ మాలిక్‌ను హెచ్చరించారు.

ఇండోనీసియా త్వరలో తిరిగి సమితిలో చేరుతుందని అదమ్ మాలిక్ ఇటీవల ప్రకటించారు. కాని, సమితి స్వరూపంమారితేనే ఇది సాధ్యం అని అతడు తర్వాత సుకర్నో చేసిన ప్రకటనను విదేశాంగ శాఖలోని ఒక వర్గం వర్గం నవర్థి చింది.

సమితికి పోటీగా చైనాతోటిలసి కొత్త సంస్థను ఏర్పాటుకియాలని, ఆసియానుంచి పాశ్చాత్యుల వదలుకుడి! స్వస్తి చెప్పాలన్న నినాదంతో ఇండోనీసియా విదేశాంగ విధానాన్ని రూపొందించిన సుబాంద్రియో ఇప్పుడు జైలులోవున్నాడు. పీకింగ్ నుంచి వస్తయిలయిన నిధులతో ఆ సమ దాలా భోగ విలాసపరిశ్రమలు నడిపాడు. అయితే పొదుపరితనాన్ని అవలంబిస్తున్న అదమ్ మాలిక్ పద్ధతులు సుబాంద్రియో సృష్టించిన విదేశాంగ శాఖోద్యోగులకు రుచించడంలేదు.

సామ్రాజ్య దేశాల పట్టా సమితి తయారయినదని సుకర్నో ఇటీవల ఏమార్చించారు. అయినప్పుడు, సుకర్నోను ప్రజల దృష్టిలో మూర్ఖునిగాచేయకుండా ఇండోనీసియా చేసిన పొరపాట్లను సవరించడం మాలిక్‌కు సాధ్యంకాదు.

ఇండోనీసియా సమితిలో తిరిగి చేరుతుందనేకాక, తమ రిపబ్లిక్ ఆర్థిక సమస్యల పరిష్కారానికి తోడ్పడే సమితిసంస్థలన్నింటిలోను కూడా చేరగలదని మాలిక్ స్పష్టంచేశారు.

సమితినుంచి తప్పుకొనడంవల్ల ఇండోనీసియాకు ప్రపంచబ్యాంకుతోను, ఇతర అంతర్జాతీయ సంస్థలతోను సంబంధం తెగిపోయింది. అంతర్వాత అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచికూడా ఇండోనీసియా ఉపసంహరించుకున్నది.

వీటన్నింటివల్ల చైనావైపు ఇండోనీసియా మరింతగా ఆధారపడవలసి వచ్చింది. చైనా పుడ్డేశం కూడా అదే. విదేశ రాయబారులతో శ్రీ అదమ్ మాలిక్ ప్రసంగిస్తూ పీకింగ్-జకర్తాపొత్తు ఇప్పుడు భగ్నమైపోయిందని ప్రకటించారు.

శ్రీ విలియం స్టీవెన్సన్

అయితే, సుకర్నో మాత్రం తన విదేశాంగ మంత్రి ప్రకటనలన్నింటిని ఖండిస్తూనే వున్నాడు. విదేశాలలో దాలాకాంపాటు విశ్రాంతి తీసుకొనవలసిందిగా సుకర్నోకు ఆయన మంత్రివర్గంలోని కొందరు సలహా నిచ్చారు. స్వదేశం నుంచి ఆయన కొంతకాలం తప్పుకొంటే, రాజకీయ వ్యవహారాలలో ఇప్పుడు ఏర్పడిన గందరగోళం, క్లిష్ట స్థితి తొలగిపోగలవని వీరు ఆశిస్తున్నారు.

సుకర్నోకు ప్రస్తుతం 120 కోట్ల రూపాయల విలువగల ఆస్తి వున్నదని కొందరు విదేశీ ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

దేశంలో జనరల్ ఎన్నికలు జరపవలసిందిగా పార్లమెంటు ప్రభుత్వాన్ని ఇటీవల కోరింది. మూడేళ్ళలోగా జనరల్ ఎన్నికలు జరపాలని జనరల్ నసూతియన్ కూడా ఇటీవల ఒక ప్రకటన చేశాడు.

రాజకీయ రంగంలో అనధ్యక్ష సుకర్నో తలపెట్టిన తొందరపాటు చర్యలవల్ల అయినప్పటికీ, విదేశాల దృష్టిలో దేశం చేరప్రతిష్ఠలకు భంగం కలిగిందని ఇండోనీసియాలోని పలువురు వాదిస్తున్నారు. కాగా, విదేశ రాయబారులతో శ్రీ అదమ్ మాలిక్ ప్రసంగిస్తూ పీకింగ్-జకర్తాపొత్తు ఇప్పుడు భగ్నమైపోయిందని ప్రకటించారు.

ఇటీవల బాంకాక్‌లో ఇండోనీసియన్ రాయబారులందరి సమావేశం జరిగింది. దీనిలో ఇండోనీసియా విదేశాంగ విధానాన్ని మార్చవలసిన అవసరతను గురించి చర్చించారు. ఈ సమావేశాన్ని జకర్తాలో జరపకుండా విదేశ ప్రాంతమైన బాంకాక్‌లో జరపడమే విశేషం. కొందరు రాయబారులు జకర్తా రావడానికి అంగీకరించినట్టు కనిపిస్తున్నది. ముఖ్యంగా పీకింగ్‌లోని ఇండోనీసియా రాయబారిని రెండుసార్లు జకర్తా రాలసిందిగా కోరినా, అతడు తన ఆదేశాన్ని తిరస్కరించాడని విదేశాంగ మంత్రి అదమ్ మాలిక్ ప్రెసిడెంట్ సుకర్నోకు ఫిర్యాదుచేశాడు.

మొత్తంమీద ఇండోనీసియా విదేశాంగ విధానాన్ని మార్చాలని కొత్త విదేశాంగ మంత్రి అదమ్ మాలిక్ గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఆయన కృషి ఫలితాలు ఏ రూపం దరిస్తాయో వేచిచూడవలసిందే.

అమెరికా నుంచి తిరిగివస్తూ ప్రధాని ఇందిరా తాష్కెంట్‌లో ఆగినప్పటి చిత్రం. ఆమెకు కుడిప్రక్క ఉజ్బెక్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ మదాంనసిరుద్దినోవాను చూడవచ్చు

హానోవర్ సంతలో వింతలు

20 ఏళ్ళుగా ప్రపంచంలో భారీ ఎత్తున జరుగుతున్న పారిశ్రామిక ప్రదర్శనలలో హానోవర్‌దే అగ్రస్థానం. ఏప్రిల్ 30 న ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనను గురించిన కొన్ని వివరాలు, విశేషాలు కుతూహలకరంగా వుంటాయి.

"హానోవర్ సంత" అనగానే ప్రపంచ పారిశ్రామిక ప్రదర్శన గుర్తుకు వస్తుంది. 20 ఏళ్లుగా ప్రపంచంలో భారీ ఎత్తున జరుగుతున్న పారిశ్రామిక ప్రదర్శనలలో హానోవర్ సంతదే అగ్రస్థానం. ముందుకూడా ఈ ప్రదర్శన అదే స్థాయిలో నిలిచి ఉండగలదని దాని నిర్వాహకుల అచంచల విశ్వాసం.

ఏప్రిల్ నెలలో జరగబోయే హానోవర్ సంతలో 30 దేశాలకు చెందిన 6 000 మంది ప్రదర్శకులు పాల్గొంటున్నారని ఇదివరకే ప్రకటించబడింది. నిజం చెప్పాలంటే ఇంతకంటె ఎక్కువమందే ప్రదర్శనలో పాల్గొంటామంటూ ముందుకు వచ్చారు. కొందరు తమ వివిధ పరిశ్రమలకు, వస్తువాహనాలకు అదనంగా శాలలు కావాలని కోరారు. వారందరికీ అవకాశమివ్వాలంటే ప్రదర్శనా స్థలిని నిరడుకంటె రెండు రెట్లు పెంచాల్సి వుంటుంది. అయితే స్థలంలేక కాదు నిర్వాహకులు వెనుకంజవేసింది. నిరుడు అనుభవాన్ని పురస్కరించుకొని...

1965 లో మొత్తం ప్రదర్శనను చుట్టివచ్చిన ప్రేక్షకులను ప్రేళ్ళమీదే లెక్కపెట్టవచ్చుంటే ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. సుమారు 14 మిలియన్ల మంది వ్యవధిలేక అశాభంగం చెందారన్న విషయం మమ్మటికి సత్యం. మరి ఈసారికూడా అంతే. 1966 ఏప్రిల్ 30వ తేదీన ప్రదర్శన ప్రారంభమయ్యే నాటినుంచి, ప్రతి "శాల" పట్ల 60 సెకనుల అగుతూ వెళ్ళగలిగితే, మే ఎనిమిదవ నాటికి మొత్తం ప్రదర్శనను చుట్టిరాగలరంటే, ఆ ప్రదర్శన ఎంత పెద్దదో ఊహించండి.

హానోవర్ నగర పొలిమేరలలో 90లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణం గల ప్రదర్శనా స్థలిలో 70 శాతం వివిధ దేశాల ప్రదర్శనశాలలకు కేటాయించబడింది.

ఇక ఈ ప్రదర్శనాస్థలి చెలువల చట్టూ 44 వేల మోటారు వాహనాలు నిలువ కోడానికి అనువుగా తొమ్మిది లక్షల యాభైవేల చదరపు మీటర్ల ప్రాంతంలో తగు సౌకర్యాలు కల్పించబడ్డాయి. ట్రాఫిక్ రద్దీని అదుపులో పెట్టడానికి 6జి ఎనభైవేలమంది పోలీసు ఉద్యోగుల సేవను కోరడం జరుగుతుంది ఈ యేడు ప్రదర్శన తిలకించడానికి వస్తేవారిలో అధిక శాతం విమానాలలో వచ్చి, ప్రదర్శన ప్రాంతానికి సమీపంలోవున్న విమానాశ్రయంలో దిగుతారు. లేదా ప్రదర్శనకు కేటాయించబడిన రైళ్ళలో వచ్చి సమీపంలోవున్న స్టేషన్‌లో దిగుతారు. ప్రయివేట్ యాజమాన్యం కింద నిర్వహించబడే రైల్వేస్టేషనులలో ప్రదర్శన తాలూకు ఈ రైల్వేస్టేషన్ యూరప్‌ఖండంలో కల్లా పెద్దదనడం నిజం.

3,500 మంది విలేకరులు

ఈ ప్రదర్శనను గురించినవార్తలు ఎప్పటికప్పుడు దేశదేశాలలోని తమ తమ వార్తా సంస్థలకు, పత్రికలకు అందించడానికి నేల నాలుగు చెరగులనుంచి 3,500 మంది ప్రత్యేక విలేకరులు వస్తారు. ప్రేక్షకుల ఆకలి దప్పులను తీర్చడానికిగాను ఏర్పరచబడిన అల్పాహార, ఆహార విక్రయ శాలలలో 8 000 మంది స్త్రీ పురుషులు నియుక్తులౌతారు. ప్రదర్శనాస్థలిని ఎప్పటికప్పుడు పరిశుద్ధంగా వుంచేందుకుగాను 20 000 మంది పనివారు సిద్ధంగా వుంటారు. దేశదేశాలనుంచి వచ్చే ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పలహారివ్వడానికి, సందేహాలు తీర్చడానికి, ఒక దేశ ప్రజలు మరో దేశ ప్రజలతో మాట్లాడుకోడానికి భాష అడ్డు రాకుండా దేయడానికి 25 భాషలు మాట్లాడగల డబ్బీ పర్వీన్ ఈ కేంద్రంలోని ఒక ప్రత్యేకత.

గత ప్రదర్శనలలోని విశేషమైన వాణిజ్యాన్ని పురస్కరించుకొని బల్గేరియా, పోలాండ్, చెకోస్లోవేకియా, హంగరీ, రష్యాలు ఈసారి ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి.

ఈ ప్రదర్శన కనుపుగా, ప్రదర్శనా స్థలిలోనే అనేకమైన అంతర్జాతీయ వాణిజ్య సమావేశాలు జరగనున్నాయి. దేశమ అంతర్జాతీయ భవననిర్మాణ పరిశ్రమ, ఎలక్ట్రోనిక్ సదస్సు, ఈ ప్రదర్శనకు పిష్టతను చేకూర్చగలవని భావించబడుతున్నది.

ఈ ప్రదర్శన ప్రారంభ మవడానికి ఒక రోజు ముందు అనగా ఏప్రిల్ 29న హానోవర్ విమానాశ్రయంలో జర్మన్ వైమానిక ప్రదర్శన జరుగుతుంది. 100,000 చదరపు మీటర్ల వైశాల్యం గల స్థలంలో విమాన నిర్మాణ పరిశ్రమకుచెందిన 110 జర్మన్ సంస్థలు, 181 విదేశీ సంస్థలు, 94 రకాల విమానాలను, అనేకమైన విడిభాగాలను ప్రదర్శించుతాయి, 800 మంది ప్రయాణీకులను తీసుకువెళ్ళగల "ఎగిరే బస్సు"ను గురించి విజ్ఞానశాస్త్రజ్ఞులతోను అంతరిక్ష ప్రయాణంలోను అంతర్జాతీయ సహకారాన్ని గురించి ఐరోపా రాకెట్‌నుగురించి, ఈ ప్రదర్శనను తిలకించడ కేతెంచే ప్రేక్షకులకు ప్రత్యేకమైన భోగట్టా లభిస్తుంది.

(యు. పి. యస్.)

కొన్ని ప్రయోజనాల కోసం నాటకాల ఉపయోగం

తగదు ఢిల్లీలోజరిగిన ప్రపంచ రంగస్థల దినోత్సవాల సభలో శ్రీ అబ్బూరి అభిభాషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— దక్షిణ భారత నటీనట సమాఖ్య ఆర్వర్యాన ఇటీవల ఇక్కడి వైఎంసిఎ కాన్‌స్టాంటినియా హాల్‌లో రాజ్యసభ సభ్యులు, "ఆంధ్రజ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన "ప్రపంచ రంగస్థల దినోత్సవాలు" జరిగాయి.

శ్రీ నార్ల తమ అధ్యక్షోపన్యాసంలో సమాజంలో నాటకకళకు ప్రత్యేకస్థానంవున్నదని, దానిని పెంపొందించవలసిన బాధ్యత ప్రజలపైనే వున్నదని అభిభాషించారు.

ప్రఖ్యాత కవి, నాటక ప్రయోక్త శ్రీ అబ్బూరి రామకృష్ణరావు ప్రసంగిస్తూ బొల్లాపిన్ని నాటక సమాజాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఏపుకీరించారు. నాటక కళపోషణకు సినిమాలు పోటీగా వస్తున్నాయని ఆయన అన్నారు. విద్యావ్యాప్తి లేక ఇతర ప్రయోజనాల కోసం నాటకాలను ఉపయోగించవలసిందని. విశిష్టమైన కళగా వాటికి వున్న ప్రత్యేకతను పరిరక్షించవలసినదని శ్రీ అబ్బూరి పేర్కొన్నారు.

శ్రీ న్యాయపతి రాఘవేంద్రరావు దర్శకత్వం కింద సమాఖ్య సభ్యులు శ్రీ "అదివిష్ణు" వ్రాసిన "మంచు తెర" నాటకం ప్రదర్శించారు. ప్రణయ జీవితంలో అన్ని అశలు అడుగంటి, ఓటిపోయిన ముగ్గురు యువకుల గాథ ఇతివృత్తంగా గల ఈ నాటకంలో శ్రీయుతులు కె. వి. ఆర్. మూర్తి, కె. వి. ఎస్. శాస్త్రి, ఎన్. రాఘవేంద్రరావు, ఎస్. ఎ. ఎల్ నరసింహం త్రో వి డి లక్ష్మన్న నటించారు. రంగస్థలాలంకరణ ముఖ్యంగా పాత్రధారుల నటనా కౌశలం క్రమం దుగిసినది.

నాగార్జున ప్రణాళికలో సుమారు 650 ఎకరాలలో కాఫీతోటలు

ఏజన్సీ ప్రాంతాలలో పెంచడానికి అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

రాజమండ్రి, ఏప్రిల్ 11— విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల ఏజన్సీ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ గత 1961 సంవత్సరంనుంచి కాఫీ తోటలను నాటుతున్నది. ఆ ప్రాంతంలో నివసించే గిరిజనుల పరిస్థితిని చక్కబరచడానికి ప్రభుత్వం ముఖ్యంగా ఈ తోటలను నెలకొల్పుతున్నది. మూడవ ప్రణాళికాంతానికి 8893 ఎకరాలలో కాఫీ తోటలను నాటారు.

కాఫీ తోటలను నాటి పెంచడానికి ఇంతవరకు రు. 33.44 లక్షలను ఖర్చుపెట్టడం జరిగింది. 1963-64, 1964-65 సంవత్సరాలలో కాఫీ తోటలనుంచి 31½ టన్నుల పేలిరకం కాఫీ గింజలను సంపాదించారు.

1965-66 సంవత్సర కాలంలో 411 ఎకరాల కాఫీ తోటలనుంచి 31 టన్నుల పేలిరకం కాఫీ గింజలను సంపాదించారు.

నాలుగవ ప్రణాళికా కాలంలో 650 ఎకరాలలో కాఫీ తోటలను పెంచడానికి ప్రభుత్వం అనుమతించింది.

ఖమ్మం ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలో ఉద్యోగాల ఖాళీలు

ఖమ్మం, ఏప్రిల్ 11—నిరుద్యోగులకు ఉద్యోగాలకు అభ్యర్థులను సంపాదించిందిగా ఖమ్మం ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజికి దరఖాస్తులు వచ్చాయి. కాని తగిన అభ్యర్థులనుంచి దరఖాస్తులు లేకపోవడంవల్ల అవి చాలా వరకు ఖాళీగా వుండిపోయాయి.

క్రింద తెలిపిన ఉద్యోగాలకు అర్హులయిన అభ్యర్థులు తగిన సహాయానికై ఖమ్మంలోని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలో తమ పేర్లను రిజిస్టరు చేసుకొనవచ్చు.

స్టెనోగ్రాఫర్లు, ఓవర్ సీర్లు, టైపిస్టులు, టేప్ వీవింగ్ ఇన్‌స్ట్రక్టర్, ఇన్‌స్ట్రక్టర్, సైన్స్ అసిస్టెంట్‌లు, మాతృభాషల్ని అసిస్టెంట్‌లు, డ్రఫ్ట్‌మెన్ (సివిల్), ప్రూఫ్ ప్రొజెక్షన్ ఇన్‌స్ట్రక్టర్.

సామర్లకోటలో జిల్లా పరిషత్ స్కూలు వార్షికోత్సవం

కాకినాడ, ఏప్రిల్ 11— సామర్లకోటలోని జిల్లా పరిషత్ పబ్లిక్ స్కూలు వార్షికోత్సవం ఇటీవల జరిగినది. కాకినాడలోని ఆంధ్ర పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ పి. హెచ్. ఎన్. బి. శర్మ అధ్యక్షతవహించారు.

హైస్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ పి. హెచ్. వెంకటరావు తొలుత అతిథులకు స్వాగతం చెప్పి వార్షిక నివేదికను సమర్పించారు.

శ్రీ పి. హెచ్. ఎన్. బి. శర్మ ప్రసంగిస్తూ విద్యార్థులు ఎప్పుడు తమ పాఠ్య పుస్తకాలనే చదవడంతో సంతృప్తి చెందక జీవితంలో ఉన్నత సోపానాలను అధిష్ఠించడానికి ప్రయత్నించాలని అన్నారు.

విద్వాన్ పి. అన్నాజీశర్మ, శ్రీ సమయం వీరాజు ప్రభృతులుకూడా ప్రసంగించారు.

జిల్లా మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి సరోజిని బహుమతులను అందించారు.

షోలయార్ హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టు మొదటి యూనిట్‌ను ప్రారంభించడం తలెత్తి వాయిదా పడిన కారణంగా కేరళలో విద్యుచ్ఛక్తి సమస్య పరిస్థితి ఇంతకు పూర్వం అశించిన విధంగా ఏప్రిల్ మధ్యనాటికి ఏ మాత్రమైనా మెరుగుపడే అవకాశం లేనట్టు తిరువేంద్రం వార్త.

ప్రేక్షకుల ప్రశంసల నందుకొన్నాయి.

సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎం ఎస్ ప్రసాదరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది.

జనవాక్కులు

ఏలేశ్వరంలో ఫైర్ స్టేషన్ నెలకొల్పవలసిన అవశ్యకత

వ్యవసాయపరంగా, పారిశ్రామికంగా అభివృద్ధిపథంలో దూసుకుపోతున్న ఈ ప్రాంతంలో గృహాలు, పరిశ్రమలు, పశుగ్రాసం మొదలయిన ఆస్తులు అగ్నిలో దగ్ధమయి అపారనష్టం కలుగుతున్నది. ఇక్కడకు 32 మైళ్ళదూరంలో కాకినాడ నుంచి అగ్నిమాపక యంత్రం వచ్చేలోపున పరిసరాలలోని గృహాలు భస్మీపటలమై పోతున్నాయి. శాసనసభ్యులు, సర్పంచులు, పరిసరప్రాంత ప్రజలు ఎంతోకాలంనుంచి ఈ విషయమై ఆందోళన చేస్తూ మేజర్ పంచాయతీ అయిన ఏలేశ్వరంలో అగ్నిమాపకయంత్రం వుంచవలెనని ప్రభుత్వం దృష్టికి పదేపదే తెచ్చినా ప్రయోజనం కలుగలేదు.

ఇటీవలనే ఏలేశ్వరానికి నాలుగు మైళ్ళదూరంలోవున్న ఎర్రిపాకలోను, మైలు దూరంలోవున్న లింగవరంలోను, అగ్నిప్రమాదాలు సంభవించాయి. దూరప్రాంతాలనుంచి అగ్నిమాపకయంత్రం వచ్చేలోపున సుమారు రు. 50 వేల మేరకు విలువగల ఆస్తి దగ్ధమైపోయినది. గత సంవత్సరం లింగంపర్తి పరిసర గ్రామాలలో వందలాది గృహాలు పరిశుద్ధమయ్యాయి. ప్రభుత్వంవారు ఈ విషయం గమనించి, అగ్నిభయం ఎక్కువగావుండే ఈ పరిసరప్రాంతాలకు దగ్గరగావుండే రూప్పు గోదావరి జిల్లా ఏలేశ్వరంలో అగ్నిమాపక యంత్రం నెలకొల్పి అందుబాటులో వుంచవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను.

అల్లా సూర్యప్రకాశరావు,
లింగవరం.

సైకిలు రిక్షాలకు టైర్ల కొరత

విజయవాడలో కోఆపరేటివ్ సైకిల్, రిక్షా పుల్లర్స్ సొసైటీ వున్నది. ఈ సొసైటీలో 40 రిక్షాలు వున్నాయి. వీటికి సరఫరాకు సుమారు ఎనిమిదివందల టైర్లు కావలసి వుంటాయి.

కాని, ఇవి ఓపెన్ మార్కెట్‌లో సరిగా దొరకడంలేదు. ముఖ్యంగా గిడ్ ఇయర్, డన్‌లప్, సూపర్‌మార్క్ టైర్లు చాలా కొరతగా వున్నాయి. ఇందువల్ల సైకిలు రిక్షాల సొసైటికి చాలా ఇబ్బందిగా వున్నది.

కనుక ప్రభుత్వం వెంటనే తోడ్పడునుకుని, సహకార సంఘాల ద్వారా ఈ టైర్లను సరసమైన రేట్లకు సక్రమంగా పంపిణీ చేట్టు చూడవలసిందిగా కోరుతున్నాను.

బండారు వెంకటేశ్వర్లు,
కార్యదర్శి,
నేషనల్ సైకిలు రిక్షా పుల్లర్స్ కోఆపరేటివ్ సొసైటి, విజయవాడ-2.

మంత్రుల పర్యటన

శ్రీ ఎన్. చెంచురామానాయుడు

హైదరాబాద్, ఏప్రిల్ 11—రాష్ట్ర ముసిపల్ శాఖ మంత్రి శ్రీ ఎన్. చెంచురామానాయుడ

బీరా రేవు వెలుపల లిస్బన్ యుద్ధ నౌకలు

భద్రతాసంఘం తీర్మానం జరిగిన కొద్ది గంటలలో కానవచ్చినటు వార్త

బ్రిటిష్ ప్రభుత్వంపై చట్టరీత్యా చర్యకు మాన్యుయేలా నౌకా యజమానుల యోచన

బేరా, ఏప్రిల్ 11—

రొడీషియాకు పెట్రోల్ తీసుకొని వెళుతున్న నౌకలను అటకాయించడానికి బ్రిటన్‌కు అధికారమిస్తూ భద్రతా సంఘం తీర్మానంచేసిన కొన్ని గంటలలోనే నిన్న ఉదయం బీరా రేవుకు కొద్దిదూరంలో రెండు పోర్చుగీస్ యుద్ధ నౌకలు కానవచ్చాయి.

ఈ యుద్ధనౌకలు మొజాంబిక్ నౌకాదళానికి చెందినవని గుర్తించడం జరిగింది.

రెండు యుద్ధనౌకలు తటస్థ పోర్చుగీస్ వెళ్ళవలసిన తీరం సాధారణమైన పథం కాదు నౌకావరాలవారు చెబుతున్నారు. కాని ఈ యుద్ధనౌకలకు భద్రతాసంఘం తీర్మానానికి ఎట్టి సంబంధం లేదని పోర్చుగీసు అధికారులు అందించారు.

ఈ నౌకల ఉనికి ఇక్కడ బీరాలో విశ్రాంతి తీసుకొంటున్న రొడీషియన్‌లకు అలజడి లేపింది.

ఇది ఇలా వుండగా 18 వేల టన్నుల ముడి పెట్రోలుతో జానా-చి అనే నౌక ఇప్పటికే హార్బర్‌లోనే వుంది.

థాంట్‌కు లార్డ్ కారడన్ వర్తమానం

రొడీషియాకు పెట్రోల్ చేరకుండా మాన్యుయేలా నౌకను అటకాయిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం గైకొన్న ఒర్యను సమితిలో బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ కారడన్ సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్‌కు తెలియజేశారు.

గ్రీక్ నౌకను అడ్డగిస్తూ బ్రిటిష్ నౌకాదళం నిన్న చర్య గైకొన్నట్టు వార్త వచ్చినవెంటనే లార్డ్ కారడన్ టెలిఫోన్‌ద్వారా ఈ విషయాన్ని సమితి ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు.

బ్రిటన్‌పై చట్టరీత్యా చర్యకు మాన్యుయేలా యజమానుల యోచన

పీరాకు దక్షిణంగా తమ నౌకపై బ్రిటిష్ నౌకాదళం తీసుకొన్నచర్య "అన్యాయమైన దశ పేర్కొంటూ బ్రిటిష్ ప్రభుత్వంపై చట్టరీత్యా చర్యతీసుకొనాలని "మాన్యుయేలా" యజమానులు యోచిస్తున్నారు.

ఈ సమయంలో తగుచర్యలు తీసుకొనవలసిందిగా తాము పీఠిస్‌లోని తమ రాయబారులకు ఆదేశాలు పంపినట్టు మాన్యుయేలా కంపెనీ ప్రధాన బాటాదారు నికోలస్ వార్డినో యాన్ చెప్పారు.

బ్రిటిష్ ప్రధాని విల్సన్

రొడీషియాకు పెట్రోల్‌ను తీసుకొని వెడుతున్న నౌకలను అటకాయించడానికి బ్రిటన్‌కు అధికారమిస్తూ భద్రతా సంఘం చేసిన తీర్మానాన్ని పురస్కరించుకొని మొజాంబిక్‌పై పరిస్థితిని ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్న బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ జాగరూకతతో గమనిస్తూనే వున్నారు.

భద్రతాసంఘం తీర్మానంపై వ్యాఖ్యానానికి లిస్బన్ వైముఖ్యం

రొడీషియాకు పెట్రోల్ తీసుకొని వెళ్ళే నౌకలను అటకాయించడానికి బ్రిటిష్ ప్రభుత్వానికి అధికారమిస్తూ భద్రతాసంఘం చేసిన తీర్మానంపై పోర్చుగీసు ప్రభుత్వం ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

వ్యాఖ్యానం చేయడానికి ముందుతీర్మానం పూర్తిపాఠాన్ని అధ్యయనం చేయవలసి వున్నదని అయన అన్నారు.

నేపాల్ మంత్రిత్వ శాఖల పునర్విభజన

శ్రీథాపా ప్రకటన

ఖట్మాండూ, ఏప్రిల్ 11—నేపాల్ మంత్రివర్గం శాఖలలో మార్పులు చేస్తూ రాజు మహేంద్ర నిన్న ఉత్తర్వులు చేశారు.

ఈ మార్పులు పలితంగా శ్రీ సూర్య బహదూర్ థాపా ఇకనుంచి ఆర్థిక, రాజప్రాసాదం వ్యవహారాల శాఖను స్వీకరిస్తారు.

మంత్రి మండలి ఉపాధ్యక్షుడు శ్రీ కీర్తి నిధి బిస్తా అర్థిక, ప్రణాళికాశాఖను స్వీకరిస్తారు.

ఈ మార్పులను శ్రీ థాపా ప్రకటిస్తూ రాజు మహేంద్ర ప్రత్యేకంగా క్యాబినెట్ సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు.

గోధుమ మండలాల కొనసాగింపుకు ముఖ్యమంత్రుల సుముఖత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— గోధుమ అధిక ఉత్పత్తిచేసే రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో జరిపిన సమావేశంలో గోధుమ మండలాల కొనసాగింపుకు సుముఖతను వెల్లడించారు

"సమ్మెలద్వారా అక్రా ప్రభుత్వాన్ని కూలద్రోయండి"

ఘనా ప్రజలకు ఎన్‌క్రుమా విజ్ఞప్తి

అక్రా, ఏప్రిల్ 11— అక్రా ప్రభుత్వాన్ని సమ్మెల, విద్రోహ చర్యలద్వారా కూలద్రోయవలసిందిగా ఘనా ప్రజలను మాజీ ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా అర్థించారు.

పదవీచ్యుతుడై గినీలో తలదాచుకొంటువున్న ఎన్‌క్రుమా కాన్క్రీ రేడియో ద్వారా పై విధంగా విజ్ఞప్తి చేశారు. సమ్మె చేయవలసిందిగా ఘనా ప్రజలకు అయన విజ్ఞప్తి చేయడం ఇదే ప్రథమం.

ఘనాకు సేవలను అందవన్నట్టు గినీ ప్రెసిడెంట్ సెకుటూరే ప్రకటించారనే వార్తను అయన ఖండించారు.

ఘనాలో విదేశీయులు శోక్యం చేయుటనే సమస్య లేదని, విద్రోహులను కూలద్రోయవలసిన బాధ్యత ఘనా ప్రజలదేనని అయన అన్నారు.

ఘనా ప్రజలు సైనికులకూ కూలద్రోసి అధికారాన్ని హస్తగతం చేసుకొనవలసిన సమయం అసన్నమైనదనికూడా అయన అన్నారు.

పశ్చిమ సూడాన్‌లో రెండు తెగలమధ్య పోరాటం

94 మంది మృతి : వందమందికిపైగా గాయాలు

ఖార్టూమ్, ఏప్రిల్ 11— పశ్చిమ సూడాన్‌లో ఇటీవల రిజేగాట్, మాలియా తెగలమధ్య జరిగిన పోరాటంలో 94 మంది మరణించారని, వందమందికిపైగా గాయపడినారని అంతరంగిక వ్యవహారాల మంత్రి అహమ్మద్ ఎన్. మహద్ నిన్న ఇక్కడి చెప్పారు.

ఈ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపడానికి వారంరోజుల క్రితం అక్కడకు వెళ్ళి వచ్చిన ఎన్. మహద్ నిన్న ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ప్రస్తుతం అక్కడి పరిస్థితి మెరుగుపడినదని అన్నారు.

సింగపూర్‌కు జకర్తా గుర్తింపు

త్వరలో ప్రకటనవెలువడగలదట

సింగపూర్, ఏప్రిల్ 11— సింగపూర్‌ను "సార్వభౌమైనంత త్వరలో" గుర్తించడానికి తగుచర్యలు గైకొనవలసిందిగా ఇండోనేషియా మంత్రి డాక్టర్ అదం మాలిక్‌కు ఇండోనేషియా ప్రెసిడెంట్ సుకర్నో ఉత్తర్వులు జారీచేసినట్టు జకర్తా రేడియో నిన్న ప్రసారం చేసింది.

సింగపూర్‌ను గుర్తించడం మలేషియా ప్రతిపుటనను మరింత తీవ్రతరంచేయడంలో తొలిదశ కాగలదని ఆ ప్రసారంలో పేర్కొన్నారు.

బొగోర్ భవనంలో మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అదంమాలిక్‌కు సుకర్నో పై ఉత్తర్వు జారీచేసినట్టు తెలుస్తున్నది.

సింగపూర్‌ను ఎప్పుడు గుర్తించేది త్వరలో ఒక ప్రకటన వెలువడగలదని అదంమాలిక్ చెప్పినట్టు ఆ రేడియో ప్రసారం చేసింది.

పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనకు వ్యతిరేకత

కామరాజ్‌కు. ప్రధానికి 85మంది కాంగ్రెస్ శాసనసభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— పంజాబ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకి చెందిన 85 మంది సభ్యులు నిన్న కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్‌ను, ప్రధాని ఇందిరను కలుసుకొని పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న సూచనలవల్ల తమ్ముత్తిశేతతను బయటపరిచారు. వీరిలో పిడుగురాడు మంత్రులుకూడా ఉన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్ వైట్‌హౌస్‌లో ప్రధాని ఇందిరా గాంధి గౌరవార్థం విందుచేసినప్పుడు (ఎడమ నుంచి) శ్రీమతి జాన్సన్, రాయబారి బి. కె. నెహ్రూ, ఇందిరా గాంధి, జాన్సన్, శ్రీమతి హంఫ్రీ, వైస్ - ప్రెసిడెంట్ హంఫ్రీ

"వియత్నాం శాంతి చర్చలకు గెరిల్లాలను ఆహ్వానించాలి"

స్వీడిష్ ప్రధాని ఎర్లాండర్ ప్రకటన

హనోయ్‌పై అమెరికా తిరిగి విమానదాడులను ప్రారంభించడం అర్థరహితమని విమర్శ

న్యూయార్క్, ఏప్రిల్ 11—

వియత్నాం శాంతి సంభాషణలలో పాల్గొనవలసిందిగా అమెరికా వియత్‌కాంగ్ గెరిల్లాలను ఆహ్వానించాలని స్వీడిష్ ప్రధాని ఎర్లాండర్ నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు.

ఇటీవల స్టాక్‌హోమ్‌లో అమెరికన్ విలేకరులతో సంభాషించారు. ఆయన మాసాలలో ఎన్నికలు జరిపిన పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ ద్వారా రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేయవలసిందిగా అయన పైవిధంగా చెప్పారు. ఈ పత్రికా గరలమని వార్తాప్రసారంచేయాలి."

గోష్ఠిని నిన్న రాత్రి టెలివిజన్‌లో చూపారు.

అదేసమయంలో వియత్నాంలో అమెరికా శాంతిస్థాపన ప్రయత్నాలు చిత్తశుద్ధితో కూడినవిగా కమ్యూనిస్టు దేశాలు పరిగణించక పోవడం విచారకరమని కూడా అయన అన్నారు.

అగ్రరాజ్యాల మధ్య ఏవో దురవగాహనలు కలవని తాను భావిస్తున్నానని ఎర్లాండర్ అన్నారు. ఉత్తర వియత్నాంపై అమెరికా తిరిగి విమానదాడులను ప్రారంభించడాన్ని స్వీడిష్ ప్రజలు అర్థంచేసుకోలేక పోతున్నారని కూడా అయన అన్నారు.

వియత్నాం పోరాటంపట్ల పాసిఫిస్టు సంస్థ నిరసన

వియత్నాం పోరాటంలో వేలాది న్యూయార్క్ పౌరులు పాల్గొనడంవల్ల పాసిఫిస్టు సంస్థకు చెందిన సభ్యులు నిరసన తెలిపారు. నిన్న పిఫ్త్ ఎవెన్యూలో తన్నర్ పండుగ సందర్భంలో జరిగిన విన్యాసాలలో ఈ నిరసన తెలిపారు.

ఈప్రదర్శనలో యుద్ధవ్యతిరేక బ్యానర్లను ప్రదర్శించారు.

సైగాన్ ప్రభుత్వంపై బౌద్ధుల పోరాటం

సైగాన్, ఏప్రిల్ 11—ఎయిర్ వైస్ మార్షల్ గుయెన్‌కావోయిపై సైనిక ప్రభుత్వంపై సంఘటితమైన చర్య గైకొనాలని దక్షిణ వియత్నాం బౌద్ధులు విజ్ఞప్తి చేశారు.

పదిమాసాలుగా అధికారంలో వున్న ఈ సైనిక ప్రభుత్వంవల్ల విశ్వాసం లేదని, ఎన్నికైన పౌర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఆకాంక్షను తెలియచేయడానికి బౌద్ధులు, విద్యార్థులు, యువకులు సంఘటితం కావాలని కోరుతూ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో బౌద్ధులు ఈ క్రింది నాలుగు కోర్కెలను పేర్కొన్నారు:

"ప్రభుత్వ వ్యతిరేక ప్రభుత్వంతో సంబంధంగల సైనిక సిబ్బందిని, పౌర ఉద్యోగులకు ఎట్టి శిక్ష విధించరాదు, ఖైదీలను వెంటనే విడుదలచేయాలి.

"డానాంగ్‌నుంచి ప్రభుత్వ సేవలను ఉపసంహరించుకొని ప్రభుత్వం సంసిద్ధంకావాలని ఈగోష్ఠి అభ్యర్థించింది.

మిశ్రమ ఉక్కు, ప్రత్యేక ఉక్కు పరిశ్రమానరాలను తీర్చడానికి సేలం ఫ్యాక్టరీ అత్యంతావశ్యకమని ఈ గోష్ఠి సూచించింది.

ఈ గోష్ఠి చేసిన ఇతర ముఖ్యసూచనలు ఇవి: బకింగ్‌హాం కాల్వను, కూమ్‌నదిని నౌకాయానయోగ్యం చేయడం, పరిశ్రమలో అంగబలం, ముడిసరకులు; యంత్రాల సద్వినియోగానికి తగు సలహాలిచ్చే నిమిత్తం సాంకేతిక నిపుణుల బృందాన్ని నియమించడం, గిప్పటినుంచి స్పూల్‌ను ఉత్పత్తి చేయడం.

ఆత్మాహుతికి అమెరికన్ విద్యార్థి విఫలయత్నం

వియత్నాం పోరాటానికి నిరసనగా

వాషింగ్టన్, ఏప్రిల్ 11—వియత్నాం పోరాటానికి నిరసనగా 20 సంవత్సరాల విద్యార్థి ఆర్థర్ జిన్నర్ వైట్‌హౌస్ ముందు నిప్పంటించుకుని ఆత్మాహుతి చేసుకొనడానికి యత్నించాడు. కాని పోలీసులు సకాలంలో దాన్ని అరికట్టారు.

బోస్టన్ యూనివర్సిటీకి చెందిన ఆ విద్యార్థి నిన్న వాషింగ్టన్ వచ్చాడు.

తనకు తానుగా నిప్పు దహనం చేసుకొన బోతున్నట్టు స్థానిక రేడియో స్టేషన్‌కు అతను టెలిఫోన్ చేశాడు.

ఆ తర్వాత అతను ట్యాక్సీలో వైట్ హౌస్ వద్ద రెండు ప్లాస్టిక్ సీసాల పెట్రోల్‌తో దిగాడు. అతను శరీరంపై పెట్రోల్ పోసుకొన్నాడు. అయితే ఆగి వుల్లగీసి అంటించుకొనే లోపుగా పోలీసులు అతనిని అరెస్టు చేశారు. ఆ తర్వాత ఆరోగ్య పరీక్షకోసం ఆర్థర్ జిన్నర్‌ను మానసికవ్యాధులకు చికిత్సచేసే అస్పత్రికి పంపారు.

బకింగ్‌హాం కాల్వ అభివృద్ధి

నౌకాయానయోగ్యం చేయాలని మద్రాసు గోష్ఠి సూచన

మద్రాసు, ఏప్రిల్ 11 — "పరిశ్రమలో స్వయం పోషకత్వం సరాలు"అన్న అంశం పైమూడు రోజుల గోష్ఠి నిన్న ఇక్కడ పరిసమాప్తమైంది. సేలం ఉక్కుఫ్యాక్టరీ సంస్థాపనకు ప్రభుత్వం సంసిద్ధంకావాలని ఈగోష్ఠి అభ్యర్థించింది.

ఈ గోష్ఠి చేసిన ఇతర ముఖ్యసూచనలు ఇవి: బకింగ్‌హాం కాల్వను, కూమ్‌నదిని నౌకాయానయోగ్యం చేయడం, పరిశ్రమలో అంగబలం, ముడిసరకులు; యంత్రాల సద్వినియోగానికి తగు సలహాలిచ్చే నిమిత్తం సాంకేతిక నిపుణుల బృందాన్ని నియమించడం, గిప్పటినుంచి స్పూల్‌ను ఉత్పత్తి చేయడం.

ఇండో-కువైట్ సంయుక్త సంఘం

వచ్చే మాసారంభంలో ఇండియాలో సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— ఇండో-కువైట్ సంయుక్తసంఘం మొదటిసమావేశం ఇండియాలో వచ్చే మాసారంభ లో జరుగుతుంది. ఇండియా, కువైట్‌లలోను, పశ్చిమ ఏషియా, ఆఫ్రికా దేశాలతోను ఇండియా, కువైట్‌లు సంయుక్తంగా పరిశ్రమలను నెలకొల్పడానికి గల అవకాశాలను పరిశీలించడం ఈ కమిటీ లక్ష్యం.

ఈ విషయాన్ని కువైట్ వాణిజ్య, పరిశ్రమల మంత్రి అబ్దుల్లా అల్ జబార్ అల్ సాబా ఏడురోజుల ఇండియా పర్యటన ముగిసిన సందర్భంలో విడుదలైన అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

కువైట్ మంత్రి తన పర్యటనలో రెండు దేశాలమధ్య స్నేహ సంబంధాలు మరింతగా ఎలా బలపడాలన్న విషయమై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, తదితర కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు.

ఇస్లాం మతంలో సమైక్యం

సమైక్య అరబ్ రిపబ్లిక్ ఉపప్రధాని వివరణ

సూరత్, ఏప్రిల్ 11— ఇస్లామీ మతంలోని అన్ని వర్గాలు సమైక్యంగా వుండవలసిన అవశ్యకతను గురించి సమైక్య అరబ్ రిపబ్లిక్ ఉపప్రధాని అహమ్మద్ అబ్దో ఎల్-షరబాసి, అల్-అజ్హర్ యూనివర్సిటీ రెక్టార్ అహమ్మద్ హసన్ ఎల్ బాకౌరలు నొక్కి చెప్పారు.

దావూదీబ్రూ కమ్యూనిటి నాయకుడు డాక్టర్ సయిద్ మహమ్మద్ బుర్హాన్ ద్దీన్ తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో వారు పైవిధంగా చెప్పారు.

అరబ్ రిపబ్లిక్ ఉపప్రధాని ప్రసంగిస్తూ యువకులు మతాన్ని అధ్యయనం చేయడం చేయడంవల్ల తన హర్షం వెలిబుచ్చారు.

చతుర్థ ప్రణాళికలో కుటుంబ నియంత్రణ పథకాలకు 95 కోట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— 95 కోట్ల రూపాయల కేటాయింపుతో చతుర్థ ప్రణాళికలో కుటుంబనియంత్రణ పథకాలకు ఒకేవ ప్రాధాన్యం ఇవ్వడంజరుగుతు దని ఆరోగ్య శాఖ 1965-66 వార్షిక నివేదికలో పేర్కొనడం జరిగినది.

కుటుంబ నియంత్రణ పథకాలను సమర్థవంతంగా అమలు జరపడానికి ఆరోగ్య శాఖలో కుటుంబ నియంత్రణ వ్యవహారాలకు ప్రత్యేకశాఖ ఏర్పాటు జరిగింది.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో కుటుంబ నియంత్రణ పథకాలకు 2697.67 లక్షల రూపాయలు చొప్పున 1965 మార్చి నెలాఖర వరకు 1454.01 లక్షలు మాత్రం ఖర్చయినది 1965-66లో 1096.08 కోట్లు ఖర్చుకాగలదని అంచనా వేయబడినది.

తాతా బరన్‌కంపెనీతో ఢిల్లీ కొత్తఒప్పందం

ప్రత్యేక బుకింగుల చెల్లింపుపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— తాతా బరన్ అండ్ స్టీల్ కంపెనీతో కేంద్రం కొత్త ఒప్పందాన్ని చేసుకొన్నది 1954 మే లో కంపెనీకి ప్రభుత్వం ప్రత్యేంగా ఇచ్చిన పది కోట్ల రూపాయల అడ్వాన్సును వడ్డీకోసహా తిరిగి చెల్లించే సమస్యకు సంబంధించి పై ఒప్పందం జరిగింది.

ప్రత్యేకపు అడ్వాన్సుకు సంబంధించి నంతవరకు లోగడ ఒప్పందం నిబంధనల రద్దుచేసుకొనడానికి ఉభయులు అంగీకరించారు.

గత ఫిబ్రవరి మొదటి తేదీ నాటికి అసలులో అయిదుకోట్లు కంపెనీ చెల్లించింది మిగిలిన అయిదు కోట్ల అసలు 1972 మార్చి నాటికి చెల్లించడం పూర్తి అవుతుంది.

1965 ఏప్రిల్ నుంచి మిగిలివున్న అసలు మొత్తంపై అర్థ సంవత్సరం వాయిదాతో వడ్డీ చెల్లించడం జరుగుతుంది, ఆ ప్రకారంగా కట్టవలసిన మొదటి వాయిదా కింద 15 లక్షల రూపాయలను గత ఫిబ్రవరి మొదటి తేదీన కంపెనీవారు చెల్లించారు.

శ్రీ కాకోర్కర్ క్షేమవార్త

గోవా కాంగ్రెసు హర్షం

పణజి, ఏప్రిల్ 11— గోవా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ కాకోర్కర్ త్రేయోధికులకు కొందరు ఆయన అధ్యక్షత్వాన్ని పురస్కరించుకుని ఈ సంఘటనతో సంబంధం లేనివారిపై నిందలువేసినందుకు, శ్రీ కాకోర్కర్ ఆత్మీకంగా అస్వస్థులైనందున కలిగిన చిక్కు పరిస్థితికి గోవా, దామన్, దమ్యూ కాంగ్రెసు కమిటీ చేతరతుగా క్షమాపణ చెప్పింది.

మొన్న గోవా కాంగ్రెసు ఒక ప్రకటనలో శ్రీ కాకోర్కర్ హృషీకేశలో క్షేమంగా వున్నారన్న వార్తపట్ల హర్షం తెలుపుతూ శ్రీ కాకోర్కర్ అధ్యక్షత్వంపట్ల ఆ దోషం వెలిబుచ్చిన అన్ని రాజకీయ పక్షాలకు, సంస్థలకు, ప్రజలకు కృతజ్ఞత తెలిపింది.

కాంగ్రెసువాదులు, కాంగ్రెసు సానుభూతిపరులు తొందరపడి దెట్టి పూహాగానాలకు రావలసని, శ్రీ కాకోర్కర్ సంతాయి క్షేమాలు వేదిచూడవలసిందని కూడా ఈ ప్రకటన కోరింది.

ఇస్లాం మతంలో సమైక్యం

సమైక్య అరబ్ రిపబ్లిక్ ఉపప్రధాని వివరణ

సూరత్, ఏప్రిల్ 11— ఇస్లామీ మతంలోని అన్ని వర్గాలు సమైక్యంగా వుండవలసిన అవశ్యకతను గురించి సమైక్య అరబ్ రిపబ్లిక్ ఉపప్రధాని అహమ్మద్ అబ్దో ఎల్-షరబాసి, అల్-అజ్హర్ యూనివర్సిటీ రెక్టార్ అహమ్మద్ హసన్ ఎల్ బాకౌరలు నొక్కి చెప్పారు.

దావూదీబ్రూ కమ్యూనిటి నాయకుడు డాక్టర్ సయిద్ మహమ్మద్ బుర్హాన్ ద్దీన్ తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో వారు పైవిధంగా చెప్పారు.

అరబ్ రిపబ్లిక్ ఉపప్రధాని ప్రసంగిస్తూ యువకులు మతాన్ని అధ్యయనం చేయడం చేయడంవల్ల తన హర్షం వెలిబుచ్చారు.

బ్యాంకింగ్ అజ్ఞాయిషీ సిబ్బంది కర్తవ్యం

మంత్రి జగ్‌జీవనరామ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— బ్యాంకింగ్ పరిశ్రమకు మాత్రమేకాక దేశానికి, సమాజానికి ఉపకరించే విధంగా బ్యాంకింగ్ అజ్ఞాయిషీ సిబ్బందివారు సమర్థవంతంగా పనిచేయాలని కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవనరామ్ మొన్న విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ మండలానికి చెందిన అఖిలభారత బ్యాంకింగ్ అధికారుల సమావేశానికి అయన ప్రారంభోత్సవం చేశారు. బ్యాంకుల సక్రమంగా పనిచేసే విధానంపై దేశ ఆర్థిక అభివృద్ధి ఆధారపడి వుంటుందన్నారు.

పక్కు ఫ్యాక్టరీపై మైసూరు వైఖరి

ఒకేసారి మూడు చోట్ల చిన్న యూనిట్లను స్థాపిస్తే అభిప్రాయభేదాలు రాబోవట

120 కోట్లు ఖర్చుఅయ్యే ఎగువకృష్ణా ప్రాజెక్టును కేంద్రప్రభుత్వం చేపట్టాలని నిజలింగప్ప అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11—

అయిదవ పక్కు ఫ్యాక్టరీ సంస్థాపనపై అభిప్రాయభేదాలను నివారించడానికి హోస్పేట, విశాఖపట్నం, సేలం లలో ఒకేసారి చిన్నరకం ఫ్యాక్టరీలను కేంద్రప్రభుత్వం నెలకొల్పాలని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ సూచించారు.

ముడిసరకులు లభ్యం కావడాన్నిబట్టి, ఇతర వనరులనుబట్టి ఆ ఫ్యాక్టరీలను ముందుగా విస్తరించి వచ్చునని అయన వివరించారు.

దాదాపు 120 కోట్లు ఖర్చుఅయ్యే ఎగువ కృష్ణా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని శ్రీ నిజలింగప్ప కోరారు.

ఈ ప్రాజెక్టుకింద ఇమ్మడీపేట ప్రాంతాలైన బీజాపూరు, గుల్బర్గా, రాయచూరు జిల్లాలలో పన్నెండు లక్షల ఎకరాలు సాగు అవుతాయని అయన అన్నారు.

మైసూరు ప్రభుత్వం ఇప్పటివరకే ఈ ప్రాజెక్టు కార్యక్రమాన్ని ప్రారంభించిందని, దాన్ని కేంద్రప్రభుత్వం వెంటనే స్వీకరించాలని, నైవేలి, రాజస్థాన్ కెనాల్ ప్రాజెక్టులవలె దాన్ని కూడా సాధ్యప్రణాళికలోచేర్చాలని శ్రీ నిజలింగప్ప అభ్యర్థించారు.

ఈ ప్రాజెక్టు ఫలితాల నివ్వడం ప్రారంభమైన తర్వాత రెండేళ్ళలోనే దాని నిర్మాణానికి అయిన ఖర్చును తిరిగి చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం తన సంసిద్ధతను కేంద్రానికి వ్యక్తపరచిందని అయన తెలిపారు.

కాకోర్కర్ వ్యవహారం

గోవా కాంగ్రెసు నాయకుడు శ్రీ కాకోర్కర్ తనకు లేఖ వ్రాసారని, అయన హృషీకేశలో సురక్షితుడైనందుకు అనందం వ్యక్తంచేశారని, "ఆయన తపస్సుచేసి మరింత జ్ఞానసంపన్నుడైన"దని తాను విశ్వసిస్తున్నట్టు శ్రీ నిజలింగప్ప తెలిపారు.

మహారాష్ట్ర - మైసూరు సరిహద్దు వివాదం

కేరళ, మద్రాసు, ఆంధ్రలతో తమ సరిహద్దు వివాదాలు ఇంకా అపరిష్కృతంగా వున్నప్పుడు తమ రాష్ట్రంలోని కొన్ని వివాదాస్పద ప్రాంతాల పరిష్కరణ కోరుతూ మహారాష్ట్ర ఒక్కటే ఎందుకు ఆందోళన సాగిస్తున్నదో తనకు అర్థం కావడంలేదని శ్రీ నిజలింగప్ప అన్నారు.

కీర్తిశేషులైన ప్రధాని నెహ్రూ కాంక్షించిన విధంగా గోవా రాష్ట్రాన్ని వదేళ్ళవరకు ప్రత్యేక ప్రతిపత్తిని కలిగివుండడానికి సమ్మతించాలని అయన పునరుద్ఘాటించారు.

మద్యనిషేధ విధానాన్ని గురించి ప్రస్తావించగా, ఈ విషయం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో, ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చకు రానున్నదని, కావున తొందరపడి ఎట్టి అభిప్రాయాన్ని వ్యక్తపరచడం వాంఛనీయంకాదని మైసూరు ముఖ్యమంత్రి తెలిపారు.

ఏమైనప్పటికీ మొత్తం మద్యనిషేధ విధానాన్ని పునఃపరిశీలించడం అవసరమని అయన అన్నారు.

మహారాష్ట్రతో సరిహద్దు గ్రామాల సర్దుబాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— మైసూరులోని బీదార్, బెల్గాం జిల్లాలలో కొన్ని గ్రామాలను మహారాష్ట్రకుబదిలీచేయవచ్చునని తానుకూడా అంగీకరిస్తున్నానని. అయితే పరస్పరాంగీకారంగల వివాద ప్రాంతాల సమస్యపై కొన్ని సూత్రాలను, సిద్ధాంతాలను అమోదించిన అనంతరమే ఈ బదిలీలు జరగాలని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

బెల్గాం నగరంలో మరాఠీ భాషగలవారు అధికసంఖ్యాకులు లేకున్నప్పటికీ అయన పునరుద్ఘాటించి, ఈ నగరం విషయంలో తమవాదమే సరైనదని అన్నారు.

కొన్ని సూత్రాలను, సిద్ధాంతాలను తమ రాష్ట్రాలు అమోదించినపక్షంలో భౌగోళికంగా మహారాష్ట్రకు అనుకొనివున్న కొన్ని గ్రామాల మార్పిడికి తాము సుముఖులమేనని అయన అన్నారు.



ప్రధాని ఇందిరతో సాదిక్ భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11—కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్. సాదిక్ నిన్న ప్రధాని ఇందిరా గాంధిని కలుసుకొని కాశ్మీర్‌కు సంబంధించిన సమస్యలపై చర్చలు జరిపారు.

అదుపుతప్పిన కొంకణి సాహిత్యకారుడు వామన్ రఘువీర్ వాడ్కే మౌలికర్ జయంత్యుత్సవం జరిపినట్టు పండిత్ వార్త.

శ్రీకాకుళం, విశాఖపట్నం మరియు తూర్పు గోదావరి జిల్లాలలో

విద్యుచ్ఛక్తి వినియోగదారులకు

నోటీసు

మాచ్‌ఖండ్ పవర్‌హౌస్‌లో ఏర్పడిన తీవ్రమైన నీటికొరత దృష్ట్యా, ఈ క్రింద గుర్తించిన విధంగా శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలలో విద్యుచ్ఛక్తి సరఫరాగల ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరాను తగ్గించడం తప్పనిసరైందని తెలియజేయడానికి మేము విచారిస్తున్నాము.

షెడ్యూల్ "I"లో చూపించినవి తప్ప, ఈ ప్రాంతంలో గల అన్ని గ్రామాలకు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలనుంచి రాత్రి పది గంటలకు వరకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడదు.

షెడ్యూలు-I

శ్రీకాకుళం జిల్లా: శ్రీకాకుళం, గరివిడి, అమదాలవలస, టెక్కలి, పార్వతీపురం, పాలకొండ, యిచ్ఛాపురం మరియు సోంపేట.

విశాఖపట్నం జిల్లా: విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, యలమంచిలి.

తూ. గోదావరి జిల్లా: తుని, రాజమండ్రి, కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, పెద్దాపురం, రామచంద్రపురం, అమలాపురం, మరియు పిఠాపురం.

పై ఉదహరించిన షెడ్యూల్ (1)లో వున్న అత్యవసర సరఫరాలకు తప్ప విని యోగదారులందరకూ ప్రతిరోజు ఉదయం 7 గంటలనుంచి ఉదయం 9 గంటల వరకూ విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడదు.

ఉదయం 9 గంటలనుంచి 12గంటలవరకూ, ప్రాసెసింగ్ పరిశ్రమలు కలిగియుండని మేజర్ హెచ్. టి. వినియోగదారులు ఆ సమయంలో జనరల్ లోడ్‌షెడ్డింగ్‌నుతగ్గించవలసివచ్చుకు కాబట్టి తమ అవసరాలను కనీస పరిమితివరకూ తగ్గించుకోవలెను.

విద్యుచ్ఛక్తి పరిస్థితి సమీక్షలో వుంది. ఇంకా పరిస్థితి క్షీణిస్తే నిబంధనలను విధించవలసి వుంటుంది.

పై ఉదహరించిన

కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రణాళిక

బొరంగాబాద్ సమావేశంలో తుదిరూపం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11—

ఈ సంవత్సరం సెప్టెంబర్‌లో బొరంగాబాద్‌లో జరగబోయే అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో వచ్చే జనరల్ ఎన్నికలకు సంబంధించిన కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకు తుది రూపం ఇవ్వడం జరుగుతుంది.

పెద్దాపురం డివిజన్‌లో పన్నులు వసూలు

నాలుగు సమితులకు చెందిన 183 గ్రామాలలో నూటికినూరుపాళ్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, ఏప్రిల్ 11— తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం పంచాయతి డివిజనల్ ఆఫీసర్ శ్రీ మాజేటి నాగేశ్వరరావు పెద్దాపురం, రంగంపేట, శంఖవరం, అన్నవరం పంచాయతీ సమితులకు చెందిన మొత్తం 183 పంచాయతీలు గతనెల 31వ తేదీ నాటికి అన్నిరకాల పన్నులు నూటికి నూరు పాళ్లు వసూలు చేశాయని మొన్న తెలియచేశారు.

పెద్దాపురం సమితిలో 38 పంచాయితీలు, రంగంపేటలో 43, శంఖవరంలో 56, అన్నవరంలో 41 పంచాయతీలు వున్నాయి.

నాలుగు సమితులకు చెందిన ఈ 183 గ్రామ పంచాయతీలు 1963-64; 1964-65 సంవత్సరాలలో కూడా అన్ని రకాల పన్నులను నూటికి నూరుపాళ్ళు వసూలు చేశాయని ఆయన చెప్పారు.

నూటికి నూరు పాళ్ళు పన్నులు వసూలు చేయడం ద్వారా తమ విద్యుక్త ధర్మం సక్రమంగా నిర్వహించిన పెద్దాపురం సమితి పంచాయతీ విస్తరణాధికారి శ్రీ జట్లా వీరభద్రరావు, రంగంపేటకు చెందిన శ్రీ ఎ. ఎస్. వెంకటరావు, శంఖవరం విస్తరణాధికారి శ్రీ సిహెచ్. బసవ శంకరరావు, అన్నవరం సమితి పంచాయతీ విస్తరణాధికారి శ్రీ వి. బి. వి. కృష్ణంరాజును, ఇందుకు పూర్తిగా సహకరించిన అన్ని పంచాయతీల సర్పంచులను, పౌరులను శ్రీ నాగేశ్వరరావు అభినందించారు.

ఎన్నికల నిధికి విరాళంగా కోటి రూపాయలు సేకరించాలని కాంగ్రెస్ పార్టీ ఆశిస్తున్నది. దీనిని ఎక్కువగా రాష్ట్ర పార్టీ శాఖల ద్వారా చిన్న మొత్తాలలో సేకరించుతారు.

మే ఒకటవ తేదీ నుంచి చిన్నమొత్తాల సేకరణోద్యమాన్ని పార్టీ ప్రారంభిస్తుంది.

నేటి రాత్రి ఇక్కడ జరిగిన రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుల, ముఖ్యమంత్రుల, కొంతమంది కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అధ్యక్షత వహించారు.

సమావేశానికి హాజరైన వారిలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వున్నారు.

పార్టీ ఎన్నికల ఎత్తుగడలను చర్చించడానికి ఈ సమావేశం జరుపబడినప్పటికీ జనరల్ ఎన్నికలకు పార్టీ అభ్యర్థులను నియమించే విధానంమీద కేంద్ర ఎన్నికలసంఘం వచ్చే మే 21-23 తేదీలలో బొంబాయిలో జరుగనున్న సమావేశంలో నిర్ణయిస్తుంది.

అభ్యర్థుల నియామకంలో కొంత శాతం కొత్తవారికి అవకాశ మివ్వాలని కొందరు సభ్యులు సూచించారు.

మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వినాయకరావు పాటిల్, ఒరిస్సా కాంగ్రెస్ నాయకుడు శ్రీ బిజూపట్నాయక్ కాంగ్రెసువారు శాసనసభ్యుడుగా సేవ చేయడానికి గడువును నిర్ణయించాలనిసూచించారు. ఈ విషయాలన్నిటినీ కేంద్ర ఎన్నికల సంఘం బొంబాయి సమావేశంలోపరిశీలించగలదని శ్రీ కామరాజ్ చెప్పినట్టు తెలుస్తున్నది.

అత్యాయిక పరిస్థితి ఎత్తివేత సమస్య

ముఖ్యమంత్రులలో విభిన్న అభిప్రాయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10— అత్యయిక పరిస్థితిని రద్దుచేసే సమస్యపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం గైకొనడానికి ఇంకా కొన్ని వారాలు పట్టవచ్చునని తెలుస్తున్నది.

ఈ సమస్యపై రాష్ట్రాల ముఖ్యమంత్రులలో ఏకాభిప్రాయం లేదు. గత రెండు రోజులుగా ప్రధాని హోంమంత్రి రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జరిపిన ఇష్టాగోష్ఠి చర్చలలో అత్యయిక పరిస్థితి సమస్యపై వారి అభిప్రాయాలను తెలుసుకొనడం జరిగింది. అత్యయిక పరిస్థితి ఎత్తివేయడం జరిగితే త్రస్తుతం తమ తమ రాష్ట్రాలలో ఉత్పన్నమవుతున్న శాంతి, భద్రతల సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనడం కష్టమని వీరు స్పష్టంచేసినట్టు తెలుస్తున్నది. అందువల్ల తుది నిర్ణయం చేయడానికి ముందు పరిస్థితిని ఇంకా కొంతకాలంపాటు పరిశీలించడం జరుగుతుందట.

పశ్చిమ గోదావరి నుంచి బియ్యం ఎగుమతులు

హైదరాబాద్, ఏప్రిల్ 10— ఏప్రిల్ నెలలో పశ్చిమ గోదావరి జిల్లానుంచి విశాఖపట్నం, హైదరాబాద్‌లకు చెరొక వెయ్యి టన్నుల మొదటి వంట బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితిలో వాడకానికై అయిదు వేల టన్నులను పశ్చిమ గోదావరి జిల్లా గోడౌన్లలో నిల్వచేయగలరని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

జిల్లాలోని వర్తకుల వద్ద 30 వేల టన్నుల బియ్యం, 40 వేల టన్నుల ధాన్యం నిల్వవున్నాయని, జిల్లాలో వాడకానికి ఇవి ఆరు నెలలపాటు సరిపడగలవని తెలుస్తున్నది.

గత నెలాఖరు వరకు పశ్చిమ గోదావరి నుంచి మొదటివంట బియ్యం కేరళకు48వేల టన్నులు, మైసూరుకు ఏడు వేల టన్నులు, రాష్ట్రంలోని తరుగు జిల్లాలకు 54 వేల టన్నులు ఎగుమతి అయ్యాయి. జిల్లాలోని గోడౌన్లలో 24 వేల టన్నుల బియ్యం నిల్వ ఉన్నాయి.

ఆధునిక పద్ధతులలో వ్యవసాయాభివృద్ధి

రైతుల సందేహాలను నివారించడం అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11—

ఆధునిక వ్యవసాయ విధానాలను అవలంబించే విషయంలో వ్యవసాయదారుల సందేహాలను తీర్చడం అత్యవసరమని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ తెలిపారు.

ఆసియా, దూరప్రాచ్య దేశాల వ్యవసాయ క్షేత్రాల నిర్వహణకు సంబంధించిన ప్రపంచ వ్యవసాయ సంస్థ ప్రాంతీయ పరిశీలక బృందం తృతీయ సమావేశాలకు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేస్తూ వ్యవసాయదారులకి కావలసినది ప్రయోగాత్మక క్షేత్రాలలో పరిశీలన కావని. నిత్యం వ్యవసాయం జరిగే భూములలోని పరిస్థితులని అన్నారు.

హెచ్చు దిగుబడినిచ్చే వంటల అభివృద్ధిని గురించి రేపు ముఖ్యమంత్రులసమావేశంలో చర్చించి చెప్పబడిందని, అయితే ఈ పంటల అభివృద్ధికి పెట్టుబడితోడా హెచ్చుగా కావాలని, అందువల్ల దానికి తగినట్టు తనకు చిక్కులుకూడా ఎక్కువగా వుంటాయని రైతులు అభిప్రాయపడతారని అన్నారు.

కొత్తగా వస్తున్నవంటల రకాల ఆర్థిక పరిస్థితులను గురించి, ఇప్పటి వంటల పద్ధతిలో అవసరమయిన మార్పులను గురించి వ్యవసాయ నిపుణులు, క్షేత్ర నిర్వాహకులు పరిశీలించాలని కేంద్రమంత్రి సూచించారు.

గత రెండు రోజులలో ముఖ్యమంత్రుల సమావేశం గైకొన్న నిర్ణయాలను శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సమావేశంలో వివరించారు.

వచ్చే అయిదేళ్లలోను సాలీన నూటికి అరువంతుల చొప్పున వ్యవసాయోత్పత్తులు పెంపొందాలన్నది భారత ప్రభుత్వం అభిమతమని ఆయన విశదం చేశారు.

ఈ సమావేశానికి ఆసియా, దూరప్రాచ్య దేశాలలో పెక్కింటికి చెందిన ప్రతినిధులు, ఇంకా వివిధ సంస్థల తరపున పరిశీలకులు హాజరవుతున్నారు.

బర్మానుంచి తిరిగి వచ్చినభారతీయులు

గత మూడేళ్ళలో 135 వేలమంది కలరట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— 1963 జూలై నుంచి 1966 మార్చి 5వ తేదీవరకు 1,35,636 మంది బర్మా నుంచి తిరిగి వచ్చారని కేంద్ర కార్మిక, పునరావాస శాఖ విడుదలచేసిన 1965-66 వార్షిక నివేదికలో వెల్లడైనదన్నారు.

నిర్వాసితులకు తాత్కాలికంగా ఆశ్రయం కల్పించడానికి మద్రాసు, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్‌లలో శిబిరాలు నెలకొల్పడం జరిగినదని నివేదిక పేర్కొన్నది.

వివిధరాష్ట్రాలలో 11,333 మందినిర్వాసితులకు సహాయం మంజూరుచేసినట్టు ఆ నివేదిక తెలియజేసింది. దాదాపు 8,600 మందికి వ్యాపార ఋణాలు మంజూరుచేయడంజరిగింది మూడు వేలకు మందికిపైగా ఉద్యోగాలు చూపారు. మిగిలినవారికి ఇతర విధాల సహాయం చేశారు.

ఇండియా, అమెరికా రష్యాలపై చైనా అభూత కల్పనలు

హాంకాంగ్, ఏప్రిల్ 11— చైనాపైనా, ఆసియాలోని ఇతర రాజ్యాలపైనా దుష్టంత్రాలనువన్నడానికి అమెరికా, రష్యా, ఇండియాలు లాలూచీ పడుతున్నట్టు నవచైన వార్తాసంస్థ ఆరోపించింది.

అమెరికా సామ్రాజ్యవాదుల, రష్యా రివిజనిస్టుల చైనా వ్యతిరేకావసరాలకు అనుగుణంగానే భారత ప్రధాని ఇటీవల వాషింగ్టన్, అమెరికాలను సందర్శించారని ఈ సంస్థ ఆరోపించింది.

అహోరాందోళన సందర్భంలో విద్యార్థులపై మోపిన దురి పదిక్రేసులను ఉపసంహరించుకొనడానికి శీఘ్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు తిరుచేంద్రం వార్త.

ఉత్తమ రచనలకు అకాడమీ పోటీలు

వివరాల ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 11— "తెలుగు సాహిత్యం ఉర్దూ, పర్షియన్ భాషల ప్రభావం సాహిత్యానికి ఆంధ్ర సంస్థానాలు. ఇమిందారీల ప్రోత్సాహం" అన్న అంశాలపై రెండు రచనలకు రెండేసివేల రూపాయల చొప్పున 1965-66లో బహుమతులను ఇవ్వనున్నట్టు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రకటించింది.

ఈ పోటీకి సమర్పించబడే వ్రాత ప్రతులు 250 పుల్‌స్కేప్ కాగితాలలో, కాగితానికి 20 లైన్ల చొప్పున వుండాలి.

ఈ పుస్తకాలు స్వంతరచనలై వుండాలి ఇతర భాషలనుంచి అనువాదాలు, అనుకరణలు పోటీకి అర్హంకావు.

పెద్దాపురంలో 'దేశోద్ధారక' నాగేశ్వరరావు పంతులు వర్ధంతి

పెద్దాపురం, ఏప్రిల్ 11— ఇక్కడి విజ్ఞాన సమితి అధ్యర్యాన ఇటీవల "దేశోద్ధారక" శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు 28వ వర్ధంత్యుత్సవం జరిగినది. సభకు శ్రీ గుత్తి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మిల్లాల జయరామయ్య, మధుసూదనరావుల వెలకటిరచయిత, పేదిని సత్యనారాయణ, తోట్ల రాధాకృష్ణ, మారెళ్ళపూడి వీరభద్రరావు, దొంకాడ సత్యనారాయణమూర్తి, లింగాల లక్ష్మీనరసింహారావు కవి ప్రసంగిస్తూ శ్రీ నాగేశ్వరరావు ప్రతిభకు జోహారు అర్పించారు.

ఎరువుల ఫ్యాక్టరీలకు విదేశీ ప్రయివేటు కంపెనీల సహకారం

—లోకసభలో సభ్యుల సమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11—

విదేశీ ప్రయివేటు సహాయంతో దేశంలో ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనకు అనుమతించడంలో నష్టంలేదని, అయితే ఆ పరిశ్రమలలో వచ్చే లాభాలను తిరిగి ఇక్కడ పరిశ్రమలలోనే పెట్టుబడి పెట్టేటట్టు చూడాలని నేడు లోకసభలో కొందరు సభ్యులు సూచించారు.

పెట్రోలియం, రసాయనిక రబ్బర్ల మంత్రిత్వశాఖద్వంద్వపైనేడు తిరిగివర్ష జరిగిన చర్చలో శ్రీ కాశీరామ్ గుప్తా మాట్లాడుతూ పై అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

అయితే ఈ ఎరువులకు కావలసిన పాంపోక నిల్వలను ఏ దేశాలకు మనవేశం అంగీకరించాలనే ప్రశ్నలకు సమాధానాలన్నారు. దీనిలో విదేశాలతో పోటీపడి అవసరాన్ని మీరు తెలుసుకోవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం సవరించిన ఎరువుల విధానం పరిశీలించగా, ప్రజలు తరచుగా, తక్కువ వ్యతిరేకత్వమైనవని మీరు భావిస్తే, ప్రభుత్వం సభ్యుడు శ్రీ వి. కె. వాసుదేవనాయుడు విమర్శించారు.

ఇండియా వంటి దేశంలో ఎరువుల పరిశ్రమ అంగారం గనివెంటిదని, అందువల్లనే దానిలో భాగస్వామ్యంకోసం విదేశీ ప్రయివేటు పెట్టుబడిదారులు వత్తిడి చేస్తున్నారని ఆయన అంటూ, ప్రభుత్వం ఈ వత్తిడులకు లొంగరాదన్నారు.

కిరసనాయిలు సరఫరా పరిస్థితి మెరుగైనదని మంత్రి చెప్పినా, ఈ పరిస్థితి ఇంకా క్లిష్టంగానే వుందని ఆయన అన్నారు.

వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి

ఢిల్లీ సమావేశం నిర్ణయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— దేశంలో వ్యవసాయోత్పత్తుల హెచ్చింపు సమస్యపై ముఖ్యమంత్రుల, రాష్ట్రాల ఆహార మంత్రుల సమావేశం చేసిన వివరాలివి:

అధికోత్పత్తిని ఇవ్వగల రకాల కార్యక్రమాన్ని అమలుజరపడానికి కొన్ని ప్రాంతాలను ఈ సమావేశం ఎన్నిక చేసిందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఫలితంగా నాల్గవ ప్రణాళిక కాలంలో రెండున్నర కోట్లటన్నుల ధాన్యం అదనంగా పండగలదని ఆశించబడుతున్నదని ఆయనఅన్నారు.

ఇక్కడ తీసుకున్న నిర్ణయాలలో విస్తృత ప్రాతిపదికపై చేలిరకం విత్తనాలను ఉత్పత్తి చేసే వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడమని ఆయన అన్నారు. కనీసం ఇటువంటి క్షేత్రం రాష్ట్రానికి ఒకటన్నా వుండాలని ఆయన అన్నారు. ఈ వ్యవసాయ క్షేత్రాలకింద అయిదు నుంచి పదివేల ఎకరాల వరకు ఉండగలవని. వీటికి కావలసిన వ్యవసాయక యంత్రాలు సోవియెట్ యూనియన్ నుంచి లభించగలవని ఆయన అన్నారు.

రాష్ట్రాలకుకూడా 500 ఎకరాల వ్యవసాయి క్షేత్రాలు వుండగలవని అన్నారు.

వ్యవసాయి ఋణాలకు సంబంధించి వ్యవసాయ పరపతి కార్పొరేషన్‌ను ఒకదానిని నెలకొల్పాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. సహకారోద్యమం బలహీనంగా ఉన్న రాష్ట్రాలలో దీని శాఖలు స్థాపించబడతాయని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

సహకార సంఘాల ఋణాలకు సంబంధించి ఈ సంవత్సరం ఋణాలు చెల్లించని వారికి ఋణాలు ఇవ్వకూడదనే నిబంధన మీద లేదని ఆయన అన్నారు.

అన్ని రాష్ట్రాలకు ఫుడ్ కార్పొరేషన్ కార్యక్రమాలు విస్తరించడానికి రాష్ట్రప్రభుత్వాలు అంగీకరించాయని ఆయన అన్నారు.

విజయవాడకు సమగ్ర నీటి సరఫరా పథకం

ప్రభుత్వ సహాయావకాశాలపై పరిశీలనకు మంత్రి శ్రీ చెంచురామానాయుడు సమ్మతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 10—

విజయవాడ, విశాఖపట్టణం మునిసిపాలిటీలు కార్పొరేషన్ స్థాయిని అందుకొనే సుదినం ఒకప్పటికి రాగలదని రాష్ట్ర పురపాలక శాఖమంత్రి శ్రీ ఎన్. చెంచురామానాయుడు నేడిక్కడ ఆశాభావం వ్యక్తపరచారు.

విజయవాడకు సమగ్రనీటి సరఫరా పథకం అమలుకు ప్రభుత్వ సహాయం గురించి పరిశీలించగలమని మంత్రి వాగ్దానం చేశారు.

నేటి సాయంత్రం విజయవాడ పురపాలకసంఘం సమర్పించిన పౌర సన్మానపత్రానికి శ్రీ చెంచు రామానాయుడు జవాబు చెబుతూ మునిసిపాలిటీ నిర్వహించే అభివృద్ధి కార్యకలాపాలు విజయవంతం కావడానికి పౌరులు పూర్తిగా సహకరించాలని అన్నారు.

విజయవాడ పట్టణ సమగ్రాభివృద్ధి చేపట్టిన వివిధ కార్యక్రమాలను ఆయన పేర్కొంటూ, నిధుల కొరతవలన కొంత ఇబ్బంది కలుగుతున్నదని. అయితే విద్యుచ్ఛక్తి వంపిణీని విద్యుచ్ఛక్తి బోర్డు మునిసిపాలిటీనుంచి స్వీకరించడంవలన రావలసిన సమస్య పరిహారం విషయంత్వరగా పరిష్కరించుకొనడం శ్రేయస్కరమని, నిధుల కొరత కొంతమేరకు తగ్గగలదని అన్నారు. తాను కూడా ఈ వ్యవహారం పరిష్కారానికి కృషి చేయగలనని అన్నారు.

ఎంత ఎద్దడి వచ్చినప్పటికి నీటికొరత లేకుండా వుండేవిధంగావుపకం అమలుజరగాలని శ్రీ చెంచు రామానాయుడు సూచించారు.

డ్రైనేజి పథకం అమలులో జరుగుతున్న జాప్యం గురించి ఆయన ప్రస్తావించి, దీనిని త్వరితగతిని అమలు జరపవలసిన ఆవశ్యకత వున్నదని అన్నారు.

ఇంద్రకీలాద్రి సొరంగం నుంచి మునిసిపాలిటీ హద్దులలో రోడ్లతోటు నిర్మాణంలో నూటికి27వంతు ఖర్చును పురపాలకసంఘం భరించవలసి వుంటుందని. అయితే అందుకు నిధులులేవని అన్నారు. విద్యుచ్ఛక్తి సమస్య పరిహారంవస్తే. ఈ విధమైన కార్యక్రమం అమలుకు తోడ్పడగలదని అన్నారు.

చేస్తున్న ఒహుముఖ సేవను మంత్రి కొనియాడారు.

విజయవాడకు కార్పొరేషన్ స్థాయి కల్పించాలని డాక్టర్ రావు పదేపదే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలువ్రాస్తూ అభ్యర్థిస్తున్నారని మంత్రి వెల్లడించారు.

పౌర సన్మానపత్రాన్ని చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దుస్ సమర్పించారు.

శ్రీ కె. ఎల్. రావు చిత్రపటం ఆవిష్కరణ

కౌన్సిల్ హాలులో కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చిత్రపటాన్ని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి శ్రీ చెంచురామానాయుడు నేటి సాయంత్రం ఆవిష్కరించారు.

డాక్టర్ రావు విజయవాడ అభివృద్ధికి

కొత్త మార్కెట్‌కు ప్రారంభోత్సవం

గాంధినగరంలో 2.25 లక్షల రూపాయలవ్యయంతో నిర్మించిన సి. రాజగోపాలాచారి (మాజీచైర్మన్) మార్కెట్‌కు రాష్ట్ర పురపాలక శాఖామంత్రి శ్రీ చెంచురామానాయుడు నేటి సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

చైర్మన్ ఖుద్దుస్ మార్కెట్ నిర్మాణం వివరాలను తెలియజేశారు.

శాసనసభ్యులు డాక్టర్ టి. వి. ఎస్, చలపతిరావు మాట్లాడుతూ ఈ మార్కెట్ నిర్మాణంలో జాప్యం జరగడం విషయం ప్రస్తావించి నిర్మాణాలలో "వత్తనడక" సాగుతున్నదని అన్నారు.

పరిశుభ్రంగా వున్న ఈ మార్కెట్‌లో పారిశుద్ధ్యం ఎప్పుడూ ఇదేరీతిలో వుంటే విధంగా పరిచేయాలని ఆయన అన్నారు.

నిటీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. ఎస్ రాజా మాట్లాడుతూ పట్టణంలో మరిన్ని మార్కెట్లు నిర్మించి పౌరులకు సదుపాయాలు కల్పించాలని సూచించారు.

నరేంద్రపురం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

అంబాజీపేట, ఏప్రిల్ 11— కొత్తపేట తాలూకా నరేంద్రపురం శ్రీ సుబ్రహ్మణ్య పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం నాల్గవ తేదీన జరిగినది. ఉదయం సర్పంచ్ శ్రీ త్సల్లా సుబ్రహ్మణ్యం జాతీయ పతాకావిష్కరణ గావించారు. సాయంత్రం జరిగిన సభకు అమలాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కుచిమంచి సచ్చిదానందరావు అధ్యక్షత వహించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ భమిడి సుబ్బారావు స్వాగతం పలికి వార్షిక నివేదిక చదివారు. శ్రీయుతులు కొంపెల్లి సుబ్బరాయశాస్త్రి, భమిడి సూర్యనారాయణ, ఎన్. వి. ఎన్. సత్యనారాయణ, వారణాసి సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు సభాధ్యక్షులు బహుమతులు పంచారు. విద్యార్థుల వినోద కార్యక్రమాలతో కార్యక్రమం విజయవంతంగా సమాప్తమయినది.

కపిలేశ్వర పురం

కపిలేశ్వరపురం, ఏప్రిల్ 11— తూర్పు గోదావరి జిల్లా కపిలేశ్వర పురం శ్రీ సర్వారాయ పరిషత్తున్నత పాఠశాల వార్షికోత్సవం అయిదవ తేదీన పరిషత్ వైస్-చైర్మన్ శ్రీ కందుకూరి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగినది. ఉదయం శ్రీ ఎం. లక్ష్మణరావు అధ్యక్షతన సారస్వత సభ జరిగినది. శ్రీ వేదుల వెంకటరావు, శ్రీ వెంపరాల శివబ్రహ్మశాస్త్రి నన్నయ, పెద్దనల గురించి ఉపన్యసించారు.

సభలో జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు విద్యతల్లి దండ్రుల కర్తవ్యం, ఉపాధ్యాయుల బాధ్యత మొదలయిన విషయాలు విపులంగా చర్చించారు. ఆలమూరు ఎరిదున్నహోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. రామ్మూర్తి పాఠశాల పురోభివృద్ధిని ప్రశంసించారు.

సాయంత్రం వినోద ప్రదర్శనలు జరిగాయి ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. సత్యనారాయణ మూర్తి వందన సమర్పణ గావించారు.

ఆదోనిలో బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం

ఆదోని, ఏప్రిల్ 11— ఇక్కడ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం నాలుగవ తేదీన జరిగినది. డిప్యూటీ కలెక్టర్ శ్రీ ఆర్. హృదయ రంజన్ సభకు అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామమూర్తి, ఆదోని అర్బన్ సైన్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య పి. సి. సుబ్బయ్య నాయుడు, తిరుపతి కాలేజీ ప్రొఫెసర్ శ్రీ నాగరాజంపు ప్రభృతులు ప్రసంగించారు. ప్రధాన ఉపాధ్యాయిని కుమారి ఇ. వి. యశోదాదేవి వార్షిక నివేదిక చదివారు. ఆటలు, క్రీడలు, ఇతర సాంస్కృతిక పోటీలలో నెగ్గిన బాలికలకు శ్రీమతి హృదయ రంజన్ బహుమతి ప్రదానం చేశారు.

నాగ్పూర్ మార్కెట్‌పల్లిలో రోడ్డురవాణా సంస్థ విశ్రాంతి భవనం

ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11— నాగ్పూర్ మార్కెట్‌పల్లిలో దూరప్రయాణీకుల సౌకర్యార్థం 40 వేల రూపాయిల ఖర్చుతో భోజనం, విశ్రాంతి కొరకు రోడ్డురవాణా సంస్థవారు నిర్మించిన భవనానికి ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు.

హైదరాబాద్-విజయవాడ బస్సుమార్గంలో ఇక్కడికు సుమారు 50 మైళ్ళ దూరానగల నాగ్పూర్ మార్కెట్‌పల్లిలో నిర్మించిన ఈ భవనం దూరప్రయాణీకుల సౌకర్యార్థంకై కార్పొరేషన్ తీసుకున్న తొలిచర్య.

ఇలాంటి భవనాలే అక్కడక్కడా ప్రయాణీకులు అధిక సంఖ్యలో దీర్ఘకాలంపేచి వుండవలసిన ప్రదేశాలలో మున్ముందు విరివిగా నిర్మించాలనిరవాణాసంస్థ తలపెట్టింది.

ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ప్రైవేటు సంస్థలు కూడా వ్యాపారదృష్టితో తమకు సంబంధం ఉన్నవారికి కనీస సౌకర్యాలు కల్పించాలని చూస్తున్న ఈరోజులలో ప్రభుత్వ అధ్వర్యంక్రింద నడిచే సంస్థలు నిర్లక్ష్య ధోరణి వహించ కూడదనీ, అలాగే ఆర్. టి. సి. వారు కూడ తమ ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

తెలంగాణా ప్రాంతమంతా బస్సురూట్లు ఉన్నందున అన్ని ప్రదేశాలలోనూ త్వరలో విశ్రాంతి మందిరాలు, భోజనశాలలు నిర్మించేందుకు కార్పొరేషన్ వారికి ప్రభుత్వం మరి సహాయం చెయ్యవచ్చునని దాన్ని గురించి ప్రాంతీయ సంఘం ప్రభుత్వం రెండూ పరిశీలిస్తున్నవని అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో ఇప్పుడు ఉన్న బెర్విక్‌కు చెందిన నౌకా దళ బృందం ఇంకా దానిమీదే ఉన్నది.

అడ్డగించబడిన అనంతరం మాన్యుయేలా దక్షిణ ప్రాంతాలో నిరసనలు తెల్పినట్టు మంత్రి వెల్లడి

రొడీషియాకు పెట్రోల్ తెచ్చిన గ్రీక్ నౌక అటకాయింపు

భద్రతాసంఘం కొత్త తీర్మానంధృష్ట్యా మొజాంబిక్ తీరంలో బ్రిటన్ చర్య

లండన్, ఏప్రిల్ 10—

మొజాంబిక్‌లోని బీరాపోర్టుకు రొడీషియాకు ఆయిల్ సరఫరాచేసే నిమిత్తం వచ్చిన గ్రీకు టాంకర్ మాన్యుయేలా అనే నౌకను బ్రిటిష్ నౌకాదళం అడ్డగించిందని రక్షణ శాఖ నేడిక్కడ ప్రకటించింది.

బ్రిటిష్ నిఘా నౌకాదళానికి చెందిన బెర్విక్ అనే ఫ్రిగేట్ నౌక గ్రీకునౌకను అడ్డగించింది ఒక బృందాన్ని దానిమీదికి ఎక్కించింది బీరాకు ఆగ్నేయంగా150మైళ్ళ దూరంలో ఈ అటకాయింపు జరిగింది.

బెర్విక్ తీసుకున్న ఈ చర్య ఫలితంగా మాన్యుయేలాబీరాకు దక్షిణంగా ప్రయాణం చేస్తున్నదని ఈ ఎత్తడన తెల్పింది. హెచ్. ఎం. ఎస్, బెర్విక్ కూడా దానిని వెంబడిస్తూనే ఉన్నది. మాన్యుయేలా మీదగలేదని ఆయన అన్నారు.

విజయవాడలో డ్రైనేజి సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోలేని స్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 10— లక్షలాది వ్యయపరచి డ్రైనేజి పథకం అమలు జరిపితే దానిని పౌరులు వినియోగించుకొనలేని అశక్తులయినపుడు అట్టి పథకాలు పట్టి అలంకారప్రాయాలవుతాయి.

విజయవాడ డ్రైనేజి పథకానికి అదే దుర్గతి పట్టింది. గాంధినగరం, హనుమాన్ పేట, సత్యనారాయణపురం, పూర్ణానందపేట మున్న గు ప్రాంతాలలో డ్రైనేజి పథకం పూర్తి అయినది. దానికి సంబంధించిన లాంఛనాలు శాస్త్రోక్తంగా ముగిసాయి. కాని పౌరులకు దాని ప్రయోజనం చేకూరలేదు.

దీనికి కారణం నేటి సాయంత్రం రాష్ట్రపురపాలక శాఖామంత్రి శ్రీ చెంచు రామానాయుడు చెప్పారు. పన్నులు చెల్లిస్తూ, సతమతమవుతున్న ఇంటి యజమానులు డ్రైనేజి కనెక్షన్‌లు వేయించుకొనడానికి డబ్బు లేదంటున్నారని, మునిసిపాలిటీ డబ్బును అడ్వాన్సుగా యివ్వాలంటే దానికి ఆర్థిక చిక్కులున్నాయని ప్రభుత్వం సహాయం చేయాలంటే నిధుల కొరత వున్నదని. మూడు స్థాయిలలోను వున్న "ఇబ్బంది" నుస్పష్టంగా వివరించారు.

ఈ పరిస్థితిని తొలగించడానికి ప్రత్యేక దృష్టితో ఈ సమస్యను పరిశీలించి సహాయం చేయడం గురించి యోచించగలమని మంత్రి అన్నారు. వీరు, ఎనిమిది సంవత్సరాల నుంచి తీసి గోసులు, పూర్తిగోతులుగా నడచిన డ్రైనేజి అతుకుల దొంతగావున్న గతుకుల రోడ్డును కప్పుకొని ఒకటి రెండు సంవత్సరాలుగా "అభివృద్ధి కార్యక్రమం" సందేశాన్ని అడుగడుగున పౌరులకుఅందజేస్తున్నది.

మంత్రి శ్రీ చెంచురామానాయుడు నేడు యిచ్చిన "హామీ"తో డ్రైనేజి పథకానికి కొంతకారం దుస్థితినుంచి విముక్తి పొంది పట్టణ దుర్గంధాన్ని, మోసుకుపోతూ, సుందర నగరంగా అలరారడానికి దోహదం చేయగలదని ఆశించవచ్చు.

నాగభూమి సమస్యలో విదేశీయుల జోక్యం

రివరెండ్ స్కాట్ ప్రయత్నాలపట్ల నిరసన తెల్పినట్టు మంత్రి వెల్లడి

ఆయనను దేశంనుంచి బహిష్కరించడానికి ఇది తగినసమయంకాదని లోకసభలో ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11—

నాగభూమి సమస్యను అంతర్జాతీయ సంబంధమైనదిగా చేయడానికి రివరెండ్ మైకేల్‌స్కాట్ చేస్తున్న ప్రయత్నాలపట్ల ప్రభుత్వం తన అసమ్మతిని తెలియజేసింది.

ఈ విషయాన్ని నేడు లోకసభ ప్రశ్నోత్తర సమయంలో విదే

పట్టణాలలో ఆరోగ్య సౌకర్యాల అమలుకు ప్రజాసహకారం

—కర్నూలు సభలో పర్తల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు, ఏప్రిల్ 11—

పట్టణాలలో ప్రజారోగ్య సదుపాయాలు సక్రమంగా అమలు జరుగవలెనంటే ప్రజా సహకారం అవసరమని మొన్న స్థానిక మునిసిపల్ శాఖ ఆధ్వర్యాన జరిగిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ఉత్సవాల సందర్భంలో పలువురు వ్యక్తం చేశారు.

ఈ దినోత్సవాలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన స్థానిక హైస్కూల్ అసెంబ్లీ హాల్‌లో జరిగాయి. పాల్గొంటలో మునిసిపల్ కమిషనర్ శ్రీ హరి కుమార్ స్వాగతం పలుకుతూ పట్టణంలో నివసించే ప్రజలు తమ నివాసాల దగ్గర అనారోగ్య పరిస్థితులు రాకుండా సహకరిస్తే పట్టణం కళకళ లాడుతుందన్నారు.

జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ రాజు మాట్లాడుతూ, పల్లెసీమ ప్రజలు తమ జీవనోపాధికై పట్టణాలకు వచ్చిన దూరు, మురికివాడలు నిర్మించినందున అనారోగ్య పరిస్థితులు అధికమయినా యన్నారు. గ్రామీణ పురపాలక సంఘం తన ఆదాయ లోటు సుమారు 33 వ తులు ఖర్చుపెడుతున్నదని కర్నూలు పట్టణంలో సుమారు 120 వేల జనాభా కలదని, కనుక చట్టపు ప్రణాళికలో ఆరోగ్య సదుపాయాలకు అధికంగా ఖర్చు చేయదగునని ఆయన సూచించారు. జిల్లా ఆరోగ్యశాఖాధికారి శ్రీ దామోదరం నాయుడుకూడా మాట్లాడిన పిదప ఆరోగ్య వసతులను గురించి ఫిలిం ప్రదర్శించారు.

కర్నూలు రోటరీక్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కర్నూలు, ఏప్రిల్ 11—పట్టణ రోటరీ క్లబ్ సభ్యులు శ్రీ టి. రామచంద్రశెట్టి అధ్యక్షతన మొన్న సమావేశమై ఈ కింది వారిని నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు: అధ్యక్షులు: శ్రీ మేడం రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు: శ్రీ ఎస్ ఆర్. నాయక్, శ్రీ నాగజీరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యం. కోశాధికారి శ్రీ లక్ష్మీనారాయణ. డైరెక్టర్: శ్రీ బి. జి. యల్లయ్య, శ్రీ బి ఎం. హర్ష, శంకరనారాయణ, అసిస్టెంట్ సింగ్.

హాలీవుడ్ చలనచిత్రాలు అమెరికా సంస్కృతి సాంప్రదాయాలను ప్రదర్శించేవి కావని, కేవలం వినోదానికే నిర్మిస్తారని అమెరికా శాంతి సంఘ వలంటీర్ కుమారి లిలియన్ క్రిమ్ మొన్న రోటరీక్లబ్‌లో తెలిపారు.

అమెరికాలో కటుంబ నియంత్రణకు ప్రభుత్వం బలవంతం చేయదని, ప్రజలే తమకు తాముగా దానిని అమలుపరస్తారని, అలాగే ప్రభుత్వం పన్నుకూడా ప్రజలే వెళ్ళి ప్రభుత్వానికి అప్పగిస్తారని ఆమె చెప్పారు.

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశం

ఖమ్మం, ఏప్రిల్ 11— ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గసమావేశం ఆయిదవ తేదీ ఉదయం కాంగ్రెస్ కార్యాలయ భవనంలో జరిగినది. సమావేశానికి జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ లక్కినేని సరసయ్య అధ్యక్షత వహించారు. ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి కూడా పాల్గొన్నారు.

పట్టణంలో సుమారు మూడులక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జిల్లా కాంగ్రెస్ కార్యాలయ నూతన భవనం వివరాలను, నిర్మాణకమిటీ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు వివరించారు.

కానాడో జరగనున్న రాష్ట్రకాంగ్రెస్ రాజకీయ మహాసభకు అధ్యక్షత వహించడానికి శ్రీ సంజీవరెడ్డిని కోరవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘంవారిని కోరతూ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించినది. శ్రీ సంజీవరెడ్డిని ఖమ్మంజిల్లాలో మూడు రోజులపాటు పర్యటించవలసినదిగా కోరతూ కూడా తీర్మానించి పర్యటన కార్యక్రమం కార్యవర్గం రూపొందించినది.

జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. అనంతరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

నటుడు శ్రీ పులిపాటి లక్ష్మీనారాయణ మృతికి తెనాలిలో సంతాప సభ

తెనాలి, ఏప్రిల్ 11—సుప్రసిద్ధ రంగస్థల నటుడు శ్రీ పులిపాటి లక్ష్మీనారాయణ గతనెల 29వ తేదీన హఠాత్తుగా మృతిచెందిన సందర్భంగా ఈ నెల అయిదవ తేదీన ఇక్కడి కళాకారులు ఆయన వృత్తికి సంతాప సభ జరిపారు. సభకు డాక్టర్ చంద్రమౌళి సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సి. వి. చలపతిరావు, శిరివరపు శ్రీరాములు, వేదగిరి, మోదుమూరి జాన్సన్, నందిరాజు నారాయణమూర్తి, అవుల గోపాలకృష్ణమూర్తి, కొదాలి గోపాలరావు, పరమేశ్వరశర్మ, కోటేశ్వరరావు ప్రభృతులు శ్రీ లక్ష్మీనారాయణ స్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ లక్ష్మీనారాయణపేర కొంత నిధి ప్రోగుచేయవలెనని సభలో తీర్మానించారు.

పాలకొల్లు

పాలకొల్లు, ఏప్రిల్ 11— ఇక్కడ మునిసిపాలిటీ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఆర్. రామానుజులు నాయుడు ప్రత్యేక కృషి వలన 1965-66 పన్నులు నూటికి నూరు పాళ్ళు వసూలయాయి.

గత ఎనిమిది సంవత్సరాలుగా పురపాలక సంఘం పన్నులు పూర్తిగా వసూలు కావడం సంతోషప్రదమైన విషయంగా పౌరులు భావిస్తున్నారు.

'అర్హతలు లేనివారికి ప్రమోషన్లు ఎలా?'

రాజమండ్రి మునిసిపల్ ఉద్యోగుల సభలో మంత్రి శ్రీ నాయుడు ప్రశ్న

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఏప్రిల్ 11— మునిసిపల్ ఉద్యోగులు ప్రభుత్వోద్యోగులతో సమంగా జీత భత్యాలు కావలెననడం అర్థం చేసుకొనగలమని, కాని, అర్హతలు లేకున్నా ప్రమోషన్లు ఇవ్వవలె ననడం అర్థం చేసికొనలేమని మొన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి శ్రీ నలమోతు చెంచురామానాయుడు అన్నారు.

పట్టణ మునిసిపల్ ప్రాథమికోపాధ్యాయ సంఘం, మునిసిపల్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్, జిల్లా మునిసిపల్ ఉపాధ్యాయుల యూనియన్‌ల సంయుక్త ఆధ్వర్యాన మొన్నటి తేదీ సాయంత్రం మునిసిపల్ కౌన్సిల్‌హాల్‌లో మంత్రి గౌరవార్థం జరిగిన ఈ సన్మానసభకు సంఘసభ్యులు శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. కె అయ్యంగార్ వినతిపత్రం సమర్పిస్తూ ఒకే విద్యార్హతలు కలిగిన ముగ్గురు మునిసిపల్ ఉద్యోగుల మధ్య వ్యత్యాసం చూపరాదని, మునిసిపల్ ఉద్యోగులనుకూడా ప్రభుత్వోద్యోగులుగా పరిగణించి, పెన్షన్ మొదలయిన సౌకర్యాలను కలిగించవలెనని, విద్యార్హతలు అనుభవాన్నిబట్టి మునిసిపల్ సెక్రటరీలుగా ప్రమోటయే సౌకర్యం కలిగించవలెనని, 10, 15 సంవత్సరాల అనుభవం కలిగిన లేదా దర్శన గుమాస్తాలుగాను, గుమస్తాలను అప్పర్ డివిజన్ గుమస్తాలుగా ప్రమోట్ చేయవలెనని, తక్కువ ఆదాయం గల వారికి గృహ సౌకర్యం కలిగించే విషయంలో ఇటీవలే అయినవ నత్తు ధరావతు కట్టవలెననే నిబంధన తొలగించి, ఉద్యోగులకువున్న గృహవసతి జీతంపై 7½ శాతం అద్దెవసూలు చేసే సౌకర్యం తమకు కూడా కలగ చేయవలెనని, వైద్య సౌకర్యాలు వర్తింప చేయాలని కోరారు.

నాగార్జున సాగర ఉద్యోగుల తరపున శ్రీ వి. నరసింహారావు సమర్పించిన విజ్ఞప్తిపత్రంలో ప్రొబేషన్ పద్ధతి నిమిత్తం ఉద్యోగినుంచి ఎత్తివసూలుచేస్తారో అంతే సొమ్మును కలపవలెనన్నారు. మునిసిపల్ స్కూల్ కండక్టర్ల తరపున శ్రీ మంచిగాజు చంద్రశేఖరంకూడా మెమోరాండం సమర్పించారు.

శ్రీ పోతుల వీరభద్రరావు వివరించిన్నారు, రాజమండ్రిలో మునిసిపల్ సంఘ పరిధిలో కింద తొమ్మిదిలక్షలు ఖర్చుపెట్టారని, మిగతా అవసరమైన పనులకు రూపాయలను ఎల్ ఇసి. వారికే త్వరితగతిన అప్పగించవలెనని పట్టణాలకి అండర్‌గ్రౌండ్ డ్రైనేజి స్కీమ్ సిద్ధంగావున్నదని, దానికి వెంటనే డబ్బు కేటాయించవలెనని, గోదావరిలో పెద్దపు పరగానికి గ్రాంట్ ఇప్పించవలెనని, మారికివీటల నిర్మూలన పథకాన్ని అమలుజరిపించవలెనని మంత్రికి విజ్ఞప్తిచేశారు.

శ్రీయుతులు బి. వి. రామకృష్ణారావు, కె. ఎస్. ప్రకాశరావుకూడా ఈసందర్భంలో ప్రసంగించారు. శ్రీ ఎం. వీరభద్రాచారి నెహ్రూ-గాంధీ దారు శిల్ప చిత్రాన్ని మంత్రి శ్రీ చెంచురామానాయుడుకు బహూకరించారు.

శ్రీ చెంచురామానాయుడు ప్రసంగిస్తూ, మునిసిపల్ ఉపాధ్యాయులు, తదితర సిబ్బంది తమ కొర్కెలకోసం ఆందోళన చేస్తున్నట్లే తమ బాధ్యతలను కూడా సక్రమంగాను, సమర్థవంతంగాను నిర్వహించి క్రమానుగతంగా ఉన్నత పదవులకి రావడానికి కూడా ప్రయత్నించవలెనన్నారు. మునిసిపాలిటీలలో సక్రమంగాను, న్యాయంగాను పనిచేసినవారికి వారి అర్హతలను బట్టి ఉన్నతపదవులు కేవలం విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని. కేవలం జీతాలు తీసుకుంటున్నామని పనిచేయడం కాక ప్రజలకు సేవచేస్తున్నామనే దృష్టిలో మునిసిపల్ ఉద్యోగులందరికి స్వంతఇళ్లు ఏర్పడేటట్టు చూడడమే ప్రభుత్వం విధానమని, అయితే, పన్నులు పెంచి ఈ పనిని దపాలవారీగా చేపట్టవలసి వుంటుందని, మునిసిపల్ ఉద్యోగులు ప్రజల పనులు చేయడంలో జాప్యాన్నివదలి త్వరితగతిన కాగితాలను నడపాలని అయన అభిప్రాయపడ్డారు.

శ్రీ ఎ నరసింహారావు వందన సమర్పణ చేశారు.

సిటీ కమ్యూనిస్టు కమిటీ తరపున శ్రీ పెద్దిరెడ్డి వీరన్న, శ్రీ బి. ఎస్. బాలాజీరావు మంత్రికి మరొక విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

సహకార శాఖ మంత్రి రాక

రాజమండ్రి, ఏప్రిల్ 11—తూర్పుగోదావరి జిల్లా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ జి. ఎస్ బాలాజీదాస్ తొమ్మిదవ తేదీ ఉదయం మునిసిపల్ ట్రావెలర్స్ బంగాళాలో రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామిని కలిసి అనుమాపురం మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటి రిజిస్టరుచేసి పదివేల రూపాయలు బ్యాంకుకో కట్టిన మూడేళ్లుగా రూట్ ఇవ్వనిరాకరించిన విషయం ప్రస్తావించారు. జంగారెడ్డిగూడెం సమావేశంలో రూట్ ఏర్పాటు చేయగలమని మంత్రి వాగ్దానం చేశారు. అలాగే రాజమండ్రి ప్రెస్‌వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటి రిజిస్టర్ చేయని తీరును ఏర్పాటు చేయగా, రిజిస్టరుచేయడానికి అభ్యంతరంలేదని మంత్రి తెలియచేశారు.

కోఆపరేటివ్ జాయింట్ రిజిస్ట్రార్ అమ్మద్ మంత్రి పక్కనుండి చూచారు.

విజయవాడ పురపాలకసంఘం మంత్రి శ్రీ చెంచురామానాయుడుకు పౌరసన్మానం చేసినప్పుడు చైర్మన్ శ్రీ ఖుద్దూస్ సన్మానపత్రాన్ని సమర్పిస్తున్నప్పటి చిత్రం

ఏలూరు ప్రాంతంలో 50 బియ్యం మిల్లుల మూసివేత

మెల్లర్లపై ప్రభుత్వం ఉత్తర్వు కారణమని అద్దెమిల్లుల సంఘం అధ్యక్షుని ఆరోపణ

కూచిపూడి, ఏప్రిల్ 11— తెనాలి తాలూకా కూచిపూడినుంచి ఆంధ్ర రైస్ హైస్కూల్ వర్కింగ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్య ఈ కింది రీతిగా వ్రాస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు గత డిసెంబర్‌లో సేకరణ లేవీ ఉత్తర్వులో షెల్లర్ మిల్లులలో ఆరించిన బియ్యం అదికారుల అనుమతి లేకుండా గిరజ అమ్మడంగాని, బయటకు విడుదల చేయడంగాని చట్టవిరుద్ధమని అని చాటడం. తిరిగి గత జనవరి రెండవ తేదీన ఏ ధర్మమైన అవకాశం కూడా లేకుండా మిల్లర్లని, ధాన్యం తెచ్చినవారి కూడా గట్టిగా బెదిరిస్తూ ఉత్తర్వులు మరొక సవరణ కూడా చేశారు.

ఉత్తర్వులను స్థానికాదికారులు దెబ్బపాంతి లోని ఇదివరకే చేసిన షెల్లర్ మిల్లుల యజమానులపై అమలు జరుగుతున్నాయి సామాన్యంగా ఏడు లాగా ఏదే ప్రాంతం అంతటకూడా, బస్తీలతోపాటు రైతులే కాక ఇతరులు కూడా వ్యాపారస్తులు వద్ద బియ్యం కొనడం మానివేసి షెల్లర్ మిల్లులనే తమ ధ్యాన మరలడి చుకోవడం గత ఏడు-ఎనిమిది సంవత్సరాల నుంచి సర్వసాధారణమయినది కారణం ఈ మిల్లులలో బస్తాకు 55 56 కిలోల మంచి బియ్యం దిగబడి వస్తుంది. ఈ అలవాటు ప్రకారం మరలడి చుకొనే వారినందరినీ ఈ ఉత్తర్వు నిషేధిస్తున్నది మిల్లులలో ఇటీవలడం కొరకు మరలడించుకొనే వారి తాలూకు బియ్యం తీసుకువెళ్ళడానికి వీలులేదని అడికారులు సీల్ చేస్తున్నారు. లోగడ డిసెంబర్ 24 నుంచి ఆరించిన బియ్యం యావత్తు మా సొంతం చేయవలసిందని నోటీసులు జారీయడం, మిల్లు వర్కర్ల లెక్కల పుస్తకాలలో వ్రాయడం మొదలయినవని చేస్తున్నారు.

రైతు వారీ ధాన్యం హల్లర్ మిల్లులలో ఆడించుకోవని ప్రభుత్వం వారు వానిని ప్రత్యేకించారు. కాని హల్లర్ మిల్లులలో దిగుబడి బస్తాకు 45, 46 కిలోల బియ్యమే వస్తుంది. గడ్డలు మొదలయినవాటితో నిండివని వస్తాయి కనుక 56 కిలోల మంచి బియ్యం వస్తే పైతరగతి మిల్లు వచ్చాక హల్లర్ మిల్లులు షెల్లర్ మిల్లులుగా మార్చి వేయడమో, తీసివేయడమో జరిగినది. ఒక్కడో ఒకటిఅరా వీనా దెల్లా ప్రాంతంలో లేవు కూడా. ఈ పరిస్థితి అంతా అధికారులకు తెలుసు బాధలన్నీ వారు ప్రత్యక్షంగా చూస్తున్నారు.

ఈ బాధలుపడలేక ప్రభుత్వం ఉత్తర్వులకు నిరసనగా ఏలూరు, చుట్టుప్రక్కల గ్రామాలలో సుమారు 50 మిల్లులవారు ఎనిమిదవ తేదీనుంచి తమ మిల్లులు మూసివేశారు. పలు సంఘాలు అక్కడి ప్రజలు నానా అవస్థలు పాలవుతున్నారు. ఈ అకమ్మతి ఆంధ్రప్రదేశ్ అంతట వ్యాపించే ప్రమాదం చేరవలే వున్నట్టు దోతికమవుతున్నది.

కనుక, ప్రభుత్వంవారు వెంటనే పరిస్థితిని గమనించి, పట్టుదలకు ప్రాకులాడక ఉత్తర్వును సవరించగలరని ఆశిస్తున్నాను."

పాఠశాలలకు పక్కా భవనాలు

కృష్ణాజిల్లాలో రు. 21 లక్షలు ఖర్చు చేయనున్నట్టు పట్టభద్ర ఉపాధ్యాయుల సభలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 11— ఉపాధ్యాయుల కార్మికులవలె సమ్మెలను నిర్వహించరాదని, వారి హక్కుల సాధనకు వారి సంఘాలద్వారానే ప్రయత్నించాలని నిన్న ఉదయం ఇక్కడ జరిగిన కృష్ణాజిల్లా పట్టభద్రుల ఉపాధ్యాయుల సంఘ ప్రథమ కార్యవర్గ సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఉద్ఘాటించారు.

సభకు మాంటిసోరీ స్కూలులో జరిగింది. సభకు కార్యదర్శులు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

సంఘ అధ్యక్షుడు శ్రీ తుర్లపాటి పూర్ణచంద్రరావు స్వాగతంచెప్పి, సమస్యలను ఆకళింపతను వివరించారు. ఇటీవలకే పరిషత్ స్థాయిలోను, ప్రభుత్వ స్థాయిలోను సంఘాన్ని గుర్తించడం జరిగిందన్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం ప్రసంగిస్తూ, ఉపాధ్యాయులు రేపటికి వెన్నెముకలా టివారని, విద్యార్థులకు ఉన్నతస్థాయిలో విద్యాబోధన చేయాలని అన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించవద్దని. కాని అది సలహా రూపముగా, ప్రోత్సాహవంతంగా వుండాలన్నారు.

జిల్లా పరిషత్‌లోని 20 పాఠశాలలకు పక్కా భవనాల నిర్మాణానికి 24 లక్షలరూపాయలు ఖర్చుచేయడానికి నిర్ణయించారనివెల్లడిస్తూ గ్రామస్థులు ఎనిమిదివందలకు విరాళం ఇస్తే 25 వేల రూపాయలవరకు ఖర్చుపెట్టి పాఠశాలకు పక్కా భవనాలు నిర్మించడానికి శ్రీ కోటేశ్వరరావు ఒకవత్తరం అమలు జరుపుకున్నారని శ్రీ వెంకటరత్నం తెలియచేశారు. 35 పాఠశాలలకు ఈ పథకం అమలు జరుపుకున్నారని మూడు సంవత్సరాలలో ఈ పథకం పూర్తికాగలదన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు ఉపన్యాసాని కొనసాగిస్తూ, వృత్తి సంఘాలు దేశ పురోభివృద్ధికి చాల అవసరమని, ప్రభుత్వానికి సహకారం ఇచ్చుటకు వారి కార్యసాధనకు ఇతోడ్పడగలవని ఆయన అన్నారు

విద్యావంతులైన ఉపాధ్యాయులు ప్రజలమంగా వారి బాధ్యతలను, వృత్తి ధర్మాన్ని విధిగా నిర్వహించాలని, తదుపరి వారి హక్కుల కొరకు పోరాడాలన్నారు. రాజకీయ పార్టీలకు తమ సమూహంలో స్థానం ఇవ్వకూడదని, అరాదకానికి దిగరాదని హెచ్చరించారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయ గలనన్నారు.

ప్రయివేట్ ట్యూషన్లు పరిమితంగా చెప్పకూడదనే మోనని, ఇళ్లవద్ద క్లాసులుగా నడపడం తగదన్నారు.

పట్టభద్రుల సంఘం గిడుగు కళాశాల పనిచేయడం మంచిదని ఆయన సూచించారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ రామకోటేశ్వరరావు ప్రముఖులు పలువిధ సందేశాలు చదివారు.

శ్రీ ఎ పూర్ణచంద్రరావు, శ్రీ ఆవంట సత్యనారాయణ మూర్తి ప్రసంగించారు. శ్రీ యల్. వి. రామగోపాలరావు వందన సమర్పణ చేశారు.

గణపవరం అగ్నిబాధితులకు నగదు, వస్త్రాల సహాయం

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 11— గణపవరంలో ఇటీవలజరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయినవారికి రూ. 1 350, రెండువందల రూపాయల విలువగల వస్త్రాలు మంచినట్టు తహసీల్దార్ శ్రీ చిత్రపు వరదరాజు చెప్పారు.

సూళ్లూరుపేటలో పంచాయత్ మార్కెట్ స్టాల్స్

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్యచే శంకుస్థాపన

గూడూరు, ఏప్రిల్ 11—సూళ్లూరుపేటలో పంచాయత్ షాపింగ్ సెంటర్ నూతన భవనాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య మొన్న శంకుస్థాపనోత్సవం చేశారు.

12 వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మార్కెట్ స్టాల్స్‌ను కూడా మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య శంకుస్థాపన చేశారు.

పంచాయత్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌కు ప్రముఖ సినీ నటి వజ్రశ్రీ భానుమతి రామకృష్ణ శంకుస్థాపన జరిపారు.

రు. 11, 500 ల వ్యయంతో నిర్మించిన పంచాయతీ నాన్ వెజిటేరియన్ మార్కెట్టుకు బిలా పరిషత్ చైర్మన్ శ్రీ ఎన్ చంద్రశేఖర రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ప్రసంగంలో పరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు చెందిన ఏ సి సి. కేడెట్ల సాట్స్ సమర్పించిన సైనిక వందనాన్ని మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య స్వీకరించారు

తరువాత జరిగిన బహిరంగ సమావేశంలో మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య, వద్దశ్రీ భానుమతిలకు పంచాయత్ కళా మందిరి తరపున స్వాగత పత్రాలను సమర్పించారు.

సమావేశంలో డాక్టర్ లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎలక్షన్ రాజకీయ ప్రాధాన్యతను వివరించారు. కనీస సౌకర్యాలతో ఆదుకొని పల్లెలను సర్వతోముఖాభివృద్ధి సాధించవలసి దిగా రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

విజయవాడ పట్టణ టెలిఫోన్ చందాదారులు

విజయవాడ, ఏప్రిల్ 11—నిన్న శ్రీ మండవల్లి ఆదినారాయణమూర్తి అధ్యక్షతన గాంధీగిరి చరణాశ్రమం ఆవరణలో విజయవాడ పట్టణ టెలిఫోన్ చందాదారుల సమావేశం జరుపబడి శ్రీ మూర్తి పూర్ణచంద్రరావుచే సమర్పించబడిన సంఘం విజయవాడ నియమావళి అంగీకరించబడినది. పరిపాలన సౌకర్యాలను చర్చించుటకు తిరిగి మరలమైనది సంఘ సమావేశాలకు రిజిస్టర్ చేయుటకు బాధ్యతను తీసుకొనుటకు తీర్మానించబడినది.

శ్రీ మండవల్లి ఆదినారాయణమూర్తి అధ్యక్షులుగాను, డాక్టర్ దూబగుంట రామకృష్ణమూర్తి (ఇండియన్ మెడికల్ హౌస్) ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకోబడినారు రైతులు వున్నారు.

ఆకాశవాణి

బుధవారం, ఏప్రిల్ 13

(శక 1888 చైత్ర 23)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, సుప్రభాతం, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 లలితసంగీతం. 7-30 సంగీతశిక్షణ, 7-45 వేణువు, 8-00 ఆంగంలో వార్తలు, 8-30 హైదరాబాద్ వచనం॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళాసమాజం, సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలితసంగీతం, 6-05 వాద్యబృందం, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 దీక్ష, 7-25 ముఖ్యప్రకటనలు, 7-30 భారతదేశము - రైల్వేల అభివృద్ధి ప్రసంగం 7-45 లలితసంగీతం 8-00 నాటిక, 8-30 చిత్రతరంగిణి, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 పోకస్, 9-30 ఆకాశవాణి సాహిత్య సమారోహ్ (హైదరాబాద్ నుండి రిలే), 9-45 అమృతవర్షిణి 10-30 ఆంగ్లంలో వార్తలు, 0-35 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 లలిత సంగీతం, 7-30 యామినీ వరలక్ష్మి, 7-45 జె. ఎమ్. డొమింగో: వయొలిన్. 8-30 పేన్ హార్పేజ్, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళాసమాజం, 1-50 తెలుగులో వార్తలు సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 5-50 వద్య వరసం 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష, 7-25 ముఖ్యప్రకటనలు, 7-30 చిత్రసీమ, 7-45 కాలచక్రం 7-55 విరామ సంగీతం, 8-00 నాటిక, 8-30 సుగంధసంగీత్, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 10-30 ఆంగ్లంలో వార్తలు. 10-35 వాతావరణ సూచన, నేటి భావన, జన గణ మన: ప్రసారసమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలో సై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళగానం, 7-00 వాద్యసంగీతం, 7-30 సంగీతామృతం, 8-15 శాస్త్రీయ సంగీతం, 9-00 చిత్రగానం, 9-30 టి. కె. విజయలక్ష్మి 10-30 మధురగీతం. మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం, 12-30 టి. ఇ. విజయలక్ష్మి, 1-40 వాద్యగోష్ఠి సా॥ 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-20 చిత్రగానం, 7-00 గీతమంజరి, 7-30 వ్యవసాయదారులకు, 8-15 రేడియో కెయిమిలర్, 8-30 ముత్తుస్వామి దీక్షితర్, 9-00 ఆంగ్లంలో వార్తలు, 10-30 చిత్రగానం, 11-00 ఎస్. నటరాజన్ హులు, 11-55 ఆంగ్లంలో వార్తలు 12-00 జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలో సై)

ఉ॥ 6-00 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతమంజరి, 7-30 మద్రాసు ఎ వలె, 8-00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12-00 మద్రాస్ ఎ వలె, 1-40 పాశ్చాత్య సంగీతం, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-20 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, 6-40 భక్తి సంగీతం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 చిత్రగానం, 7-30 గీతమాలిక, 8-00 "మంగళగౌరి"-నాటిక, 8-30 వాద్యగోష్ఠి, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 పోకస్, 10-35 వాతావరణ సూచన, జనగణ మన, ప్రసార సమాప్తి.

తిరుమాలిలో అగ్నిప్రమాదం

74 కుటుంబాలకు నిరాశ్రయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

లింగంపేట, ఏప్రిల్ 11— తూర్పుగోదావరిజిల్లా శంకవరం సమితి తిరుమాలి అరవ తేదీన అగ్నిప్రమాదం సంభవించి 41 గృహాలు పరిపూర్ణప్రతి అయ్యాయి 74 కుటుంబాలవారు నిరాశ్రయులయారు. రు. 17 600 మేరకు ఆస్తి నష్టం వుంటుందని అంచనా వేశారు.

9-15 పోకస్, 9-30 ఆకాశవాణి సాహిత్య సమారోహ్, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, నేటి భావన, జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలో సై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళగానం, 7-00 వాద్యసంగీతం, 7-30 సంగీతామృతం, 8-15 శాస్త్రీయ సంగీతం, 9-00 చిత్రగానం, 9-30 టి. కె. విజయలక్ష్మి 10-30 మధురగీతం. మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం, 12-30 టి. ఇ. విజయలక్ష్మి, 1-40 వాద్యగోష్ఠి సా॥ 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-20 చిత్రగానం, 7-00 గీతమంజరి, 7-30 వ్యవసాయదారులకు, 8-15 రేడియో కెయిమిలర్, 8-30 ముత్తుస్వామి దీక్షితర్, 9-00 ఆంగ్లంలో వార్తలు, 10-30 చిత్రగానం, 11-00 ఎస్. నటరాజన్ హులు, 11-55 ఆంగ్లంలో వార్తలు 12-00 జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలో సై)

ఉ॥ 6-00 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతమంజరి, 7-30 మద్రాసు ఎ వలె, 8-00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12-00 మద్రాస్ ఎ వలె, 1-40 పాశ్చాత్య సంగీతం, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-20 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, 6-40 భక్తి సంగీతం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 చిత్రగానం, 7-30 గీతమాలిక, 8-00 "మంగళగౌరి"-నాటిక, 8-30 వాద్యగోష్ఠి, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 పోకస్, 10-35 వాతావరణ సూచన, జనగణ మన, ప్రసార సమాప్తి.

పార్టీరహిత ప్రజాస్వామ్యోద్యమం

విజయవాడ సభ తీర్మానాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 11—నిన్న "ప్రజాపాలనా ధర్మరంగాన్ని, ఎన్నికలనూ రాజకీయ పార్టీలు గుత్తగా చేసుకున్నట్టు వ్యవహరిస్తున్నాయి. దీనివల్ల నిజాయితీగల ప

వైస్ ఛాన్సలర్ నియామక పద్ధతి

విద్యావేత్తల కమిటీ సిఫారసుచేసినవారిలో ఒకరిని ఛాన్సలర్ ఎన్నుకోవాలని సూచన

హైదరాబాద్‌లో జరిగిన సదస్సు అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 11—

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నియామకం విషయమై విద్యావేత్తల కమిటీ సిఫారసుచేసిన వారిలో ఒకరిని ఛాన్సలర్ తప్పనిసరిగా ఆమోదించేటట్టు చేయాలని నిన్న ఇక్కడ జరిగిన యూనివర్సిటీ పరిపాలన వ్యవహారాలపై సదస్సు సూచించింది.

భారత రేవనష్టూల సంఘం అధ్యక్షులేజి ప్రిన్సిపాల్స్, టీచర్లు మున్నగు వ్యవ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏషియన్ స్టడీస్ వారందరికీ ప్రాతినిధ్యం కల్పించాలని అవరణలో జరిగిన ఈ సదస్సులో వైస్ సదస్సు అభిప్రాయపడింది.

ఛాన్సలర్ల నియామకం పద్ధతిలో సదస్సు రెండు మార్పులను సూచించింది.

అవి యూనివర్సిటీ ప్రొఫెసర్లకు వరుస క్రమంగా వైస్ - ఛాన్సలర్లుగా నియమించడం, లేదా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వంటి సంస్థచే వైస్-ఛాన్సలర్ల ఎన్నిక జరపడం.

యు.పి. ఎస్. సి. వంటి కమిషన్‌చే వైస్ ఛాన్సలర్ల ఎన్నిక జరగాలన్న సూచనను ఒరిస్సాకు చెందిన శ్రీ కె. వి. కృష్ణారావు చేశారు.

వైస్ ఛాన్సలర్ ఉద్యోగానికి దరఖాస్తులను పిలవాలని, దరఖాస్తుచేసిన అభ్యర్థులలో తగినంత పరిపాలనాయోగ్యత కలవారిని వైస్ ఛాన్సలర్‌గా ఎన్నిక చేయాలని ఆయన సూచించారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సిఫారసుల మేరకు ఆ దరఖాస్తులను పరిశీలించాలని కూడా ఆయన అన్నారు.

యూనివర్సిటీ ప్రొఫెసర్లను వరుసక్రమంగా వైస్ ఛాన్సలర్‌గా నియమించే పద్ధతిని ప్రయోగాత్మకంగా ముందు ఒకటి, రెండు యూనివర్సిటీలలో ప్రవేశపెట్టాలని సదస్సు అభిప్రాయపడింది.

వైస్ ఛాన్సలర్ల నియామకం విషయంలో ఈ పద్ధతిని అవలంబించాలని విజ్ఞప్తి చేసిన వారిలో శ్రీ కె. వి. గోపాలస్వామి కూడా వున్నారు.

హైదరాబాద్‌లోని ఈవెనింగ్ కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. వి. రాజగోపాలన్ ప్రసంగిస్తూ, వైస్‌ఛాన్సలర్ల నియామకానికి జాబితాపద్ధతి ఉత్తమమైనదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ పద్ధతి "థర్డ్ పద్ధతి" అని ఆయన నిర్వచించారు.

పద్ధతి చాలా మంచి ఫలితాలను ఇచ్చినదని అన్నారు.

యూనివర్సిటీ ప్రొఫెసర్లనువరుసక్రమంగా వైస్‌ఛాన్సలర్‌గా నియమించే పద్ధతిని ప్రొఫెసర్ రాజగోపాల్ వ్యతిరేకించారు.

"విద్యాసంస్థలు-వైస్ ఛాన్సలర్ల పాత్ర" అన్న అంశంపై రెండవరోజున జరిగిన సదస్సులో, వైస్‌ఛాన్సలర్లకు విస్తృత అధికారాలుండడంవల్ల వారు నిరంకుశంగా వ్యవహరించే అవకాశాలు కలవని సదస్సు అభిప్రాయపడింది. కావున వైస్‌ఛాన్సలర్ల విస్తృత అధికారాలను తగ్గించాలన్న అభిప్రాయాన్ని సదస్సు వ్యక్తంచేసింది.

గ్రాడ్యుయేట్ స్థాయివరకు విద్యపై అధికారాలను యూనివర్సిటీనుంచి కొంతమేరకు లాగి ప్రత్యేక ఉన్నత విద్యాశాఖకు ఒప్పగించాలని సదస్సు సూచించింది.

పోస్టు గ్రాడ్యుయేట్ విద్య, రీసెర్చి మున్నగు ఉన్నత విద్యా వ్యవహారాలను మాత్రమే యూనివర్సిటీలు నిర్వహించాలని సదస్సు అభిప్రాయపడింది.

యూనివర్సిటీ సెనెట్‌లో, ప్రొఫెసర్లు, టీచర్లు, విద్యార్థులు, పట్టభద్రులు, పరిశ్రమలు, వ్యవసాయం, వాణిజ్యం, కళలు, సాంఘిక శాస్త్రాలు, వైద్యం, న్యాయం, ఇంజనీరింగ్ మొదలైన రంగాలకు చెందిన ప్రతినిధులు వుండాలని సదస్సు సూచించింది.

హరిజనులకు ఇండ్లు అడ్డెకు దొరకని స్థితి

అనంతపురం ప్రాంతంలో

హైదరాబాద్, ఏప్రిల్ 11—రాష్ట్రంలో అస్పృశ్యతా నివారణకు దృఢచర్యలు తీసుకోవలసి వుండగా దానికి అధికారులు సుముఖంగా లేరని తెలుస్తున్నది.

అనంతపురం జిల్లా కలెక్టర్ ఒకరి విషయంలో తీసుకొన్న చర్యల ఉదంతం వల్ల ఈ విషయం సుస్పష్టమవుతున్నది.

అనంతపురం జిల్లా తాలూకా కేంద్రంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌కు, సహకార సంఘాల డివ్యూటీ రిజిస్ట్రార్‌కు మూడు నెలలపాటు ప్రయత్నించినా వుండడానికి ఇల్లు అద్దెకు దొరకలేదు. వారిరువురు హరిజనులు కావడమే ఇందుకు కారణమని తెలుస్తున్నది.

చివరకు ఆ అధికారులిరువురూ నిరాశ చెంది, జిల్లా కలెక్టర్‌కు ఈ పరిస్థితిని నివేదించారు. హరిజనులకు ఇండ్లు అద్దె కివ్వడానికి నిరాకరించినవారిపై చర్య తీసుకొనడానికి బదులుగా జిల్లా కలెక్టర్ అధికారులిరువురిని అనంతపురం వట్టణానికి బదిలీ చేశారట.

శ్రీ రావ. భద్రన్

ఇంటర్నేషనల్ అడ్వర్టైజింగ్ అసోసియేషన్ సభ్యునిగా ఎన్నిక

మద్రాసు, ఏప్రిల్ 11— మౌలిన్ అడ్వర్టైజింగ్‌కు చెందిన శ్రీ రావభద్రన్ న్యూయార్క్‌లో గల ఇంటర్నేషనల్ అడ్వర్టైజింగ్ అసోసియేషన్‌కు సభ్యుడుగా ఎన్నికైన సందర్భంలో ఆయనకు ఈ నెల ఒకటవ తేదీన ఇక్కడ సన్మానం జరిగినది. ఈ సన్మానం వార్తా పత్రికా ప్రతినిధుల సంఘంచే ఏర్పాటుచేయబడింది. సంఘ అధ్యక్షులు శ్రీ కె. ఎస్. రామానుజం అధ్యక్షత వహించారు. వచ్చే నెల చివరి భాగంలో మెక్సికో నగరంలో జరగబోయే ఇంటర్నేషనల్ అడ్వర్టైజింగ్ అసోసియేషన్ వార్షిక మహాసభలో పాల్గొనడానికి శ్రీ రావభద్రన్ వెడుతున్నందుకు శ్రీ రామానుజం తమ సంతృప్తిని ప్రకటించారు.

ఈ సన్మానసభకు సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పి. రామచంద్రన్, శ్రీ పి. ఎస్. శ్రీనివాసన్ హాజరయారు.

సుప్రీంకోర్టు సెలవులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— మే తొమ్మిదవ తేదీ నుంచి జూలై 17 వ తేదీవరకు సుప్రీం కోర్టుకు వేసవి సెలవులు ఇవ్వబడ్డాయి. సెలవులకాలంలో చెకేషన్ జడ్జిగా జస్టిస్ రామస్వామి జస్టిస్ షెలాట్ పనిచేస్తారు.

రాష్ట్రంలో పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు

పరిశీలించడానికి అఖిల భారత మాన్యుఫాక్చరర్స్ సంఘంచే విస్తృత కార్యక్రమం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11— గత మార్చి చివరి వారంలో ఇక్కడ సమావేశమైన అఖిల భారత మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యవర్గ సమావేశం రాష్ట్రంలో పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించడానికి ఒక విస్తృత కార్యక్రమాన్ని రూపొందించింది.

శ్రీ పి. యల్. భండారీ స్టేట్ బోర్డ్ అధ్యక్ష పదవిని స్వీకరించిన దగ్గర నుంచి ఈ వ్యవస్థలో నూతన చైతన్యాన్ని తీసుకొని వచ్చారు ఈ విషయం కార్యవర్గ సమావేశంలో స్పష్టంగా కనిపించుతుంది.

కొన్ని విషయాలను పరిశీలించే బాధ్యతను కొంతమందికి ప్రత్యేకంగా అప్పగించాలని ఈ సమావేశం నిర్ణయించింది. ముడిసరుకులు, విద్యుచ్ఛక్తి, కంపెనీచట్టం, భూమి, నీరు, పన్నులవిధానం, కార్మిక సమస్య, పారిశ్రామిక లైసెన్సులు మొదలైనవాటిని పరిశీలించే నిమిత్తం అరుగురు సభ్యులను నియమించారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరతపరిస్థితి ఉత్పన్నమైన తీవ్రపరిస్థితి పారిశ్రామికోత్పత్తులమీద దాని ప్రభావం మొదలైన విషయాలను చర్చించడం జరిగింది. ఈవిషయాలన్నింటిపై ఒక నివేదికను శ్రీ కె. ఆర్. చౌదరి సహాయంతో సమర్పించాలని శ్రీ భండారీని ఈ సమావేశం కోరింది.

ఏప్రిల్ 21 వ తేదీన మళ్ళీ ఈ కార్యవర్గ సమావేశం జరుగుతుందని భావించబడుతున్నది.

ఎలిమెంటరీ స్కూళ్లకు గ్రాంట్ల నిబంధనలు

తెలంగాణాకు కూడా విస్తరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 — ఎలిమెంటరీ స్కూళ్ళకు గ్రాంట్లు ఇవ్వడానికిసంబంధించి ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో అమలులో వున్న నిబంధనలను తెలంగాణా ప్రాంతానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం విస్తరించింది.

ఈ విషయంలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అమలులోవున్న రెండురకాల నిబంధనలను సమన్వయంచేసి ఒకే నిబంధనావళిని అమలుచేసే విషయం కొంతకాలంగా ప్రభుత్వ పరిశీలనలో వున్నది. ఈ సమస్యపై పరిశీలనకు నియమింపబడిన కమిటీ తన సిఫార్సులను కూడా సమర్పించింది.

ఈ సమన్వయ నిబంధనలు 1963-64 నుంచి అమలులోనికి వస్తాయి.

ప్రదేశ్ యువజన కాంగ్రెస్ సంఘం

22 వ తేదీన హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11— ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ ఈ నెల 22 వ తేదీ ఉదయం 11 గంటలకు సమావేశమవుతుంది. కార్యక్రమంలో మార్పురావడంచేత నిర్ణయించినట్టుగా గాంధీ భవన్‌లో 16 వ తేదీన సమావేశం జరగదు. యూత్ కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి అధ్యక్షత వహిస్తారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ ఇతర ఉన్నత అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

విశ్వవిద్యాలయ స్థాయిలో తెలుగు భాషా బోధన

ప్రాచ్య కళాశాల వార్షికోత్సవ సభలో శ్రీ తెన్నేటి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11— విశ్వవిద్యాలయాల స్థాయిలో తెలుగును బోధనా భాషగా ప్రవేశపెట్టడంవల్ల శాస్త్ర విజ్ఞానంలో మనం ముందుకు పోలేమని అనుకోవడం పొరపాటని ప్రముఖ శాసన పండితుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

క్రమక్రమంగా ఇంగ్లీషు తదితర భాషలలో వున్న శాస్త్రీయమైన తెలుగులోనికి అనువదించుకోవచ్చునని, ఏవైనా ఇతర భాషల పదాలుకూడా, తెలుగులో ఇమిడ్చుకోవలసిన అవసరం ఏర్పడితే అది పొరపాటు కాకూడదని, ప్రపంచంలో ఈ నాడు ఏభాష కూడా ఇతర భాషా పదాలు లేకుండా లేవని శ్రీ తెన్నేటి అన్నారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు నిర్వహించబడుతున్న ప్రాచ్య కళాశాల ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభకు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం కూడా మొన్న మొన్నటివరకు తెలుగు, తదితర ప్రాంతీయ భాషలకు దొరికినటు వంటి ప్రతిపత్తి ఒక విశాల పౌరవు అవరణలో మారుమూల సేవకుల గుడిసె వంటిదని, ఇప్పుడిప్పుడే శాసనసభలు అధికార భాషా బిల్లులను ఆమోదించి భవనపు ప్రాతిపదికన్ని ఇస్తున్నాయని ఆయన అన్నారు.

గత 23 సంవత్సరాలుగా భాషాసేవ చేస్తున్న సారస్వత కృషిని శ్రీ తెన్నేటి ప్రశంసించారు. మరో అయిదారేండ్లలో సారస్వత పరిషత్తు చేస్తున్న కృషికి సరిఅయిన ఫలితం కల్పించ గలదని అన్నారు.

అంతకు ముందు ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు శ్రీ సరిపల్లి విశ్వనాథశాస్త్రి సభికులకు స్వాగతం చెప్పారు. ప్రస్తుతం కళాశాలలో 11 మంది బి. ఓ. ఎల్, లోను, 36 మంది డి. ఓ ఎల్. లోను వున్నారని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ సిబ్బంది సహకారానికి ఆయన ధన్యవాదాలు చెప్పారు.

ఆచార్య మామిడి పూడి వెంకటరంగయ్య ప్రసంగిస్తూ ఈ నాడు దేశంలో ఎక్కడ చూచినా విద్యార్థులు ఆందోళన చేస్తున్నారనే మాట వినిపిస్తున్నదని, చాలా దేశాలలో ఉద్యమాలను వారు నిర్వహిస్తున్నారని, అది వారికి శ్రేయస్కరంకాదని అన్నారు. విద్యార్థులు విద్యాభ్యాసమే ముఖ్యమైనదిగా పెట్టుకోవాలని అన్నారు.

శ్రీయుతులు ఎమ్. కోదండరామిరెడ్డి, మరిగంటి రంగాచార్యులు, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ప్రభృతులుకూడా సభలో ప్రసంగించారు.

క్రీడాభిరామం

విన్సెంట్‌కు సింగిల్స్ పతకం లభ్యం

విజయవాడలో సదరన్ రైల్వే టేబుల్ టెన్నిస్ పోటీ ఫలితాలు

విజయవాడ, ఏప్రిల్ 11— ఇక్కడ సదరన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో నిన్న జరిగిన ఎనిమిదవ వార్షిక టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ఏ. విన్సెంట్ (గుంతకల్లు) పురుషుల సింగిల్స్ పతకాన్ని గెలుచుకున్నారు.

జి. వీరభద్రరావు (ఆంధ్ర) పై విజయంతో ఏ. విన్సెంట్‌కు పతకం దక్కింది.

విన్సెంట్ అటలో అద్వితీయ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వీరభద్రరావు కూడా ప్రత్యర్థిని చురుకుగా ఎదుర్కొన్నారు. కాని వీరభద్రరావు అడిన ఆట అంత ఉత్సాహజనకంగా కన్పించలేదు. చివరకు వీరభద్రరావుకు అపజయం తప్పలేదు.

పురుషుల డబుల్స్ మ్యాచ్‌లో ఏ. ఖాన్, జి. పద్మనాభన్‌లు గెలుపొందారు.

గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేసే ఉత్సవానికి డివిజనల్ పూపరింటెండెంట్ శ్రీ వి. వెంకటరమణి అధ్యక్షత వహించారు, శ్రీమతి వెంకటరమణి బహుమతులను పంచిపెట్టారు.

తొలుత ఇన్‌స్టిట్యూట్ ప్రెసిడెంట్ శ్రీ ఎమ్ వి. దాసు అతిథులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ ఏ. సత్యనారాయణ నివేదిక సమర్పించారు.

వివిధ పోటీల ఫలితాలు:-

పురుషుల సింగిల్స్ (ఫైనల్) :-

విన్సెంట్ వీరభద్రరావుపై 20-22 21-4, 18-21, 21-16, 21-17 స్కోర్లతో గెలుపొందారు.

పురుషుల డబుల్స్ (ఫైనల్):- ఎమ్. ఏ. ఖాన్, జి. పద్మనాభన్ లిరువురూ ఏ విన్సెంట్, పురుషోత్తంలను 21-18, 19-21, 21-12, 7-21, 21-14 స్కోర్లతో ఓడించారు.

కాలికట్‌లో ఆదివారంనాడు ఉరుములతో భారీవర్షాలు పడినట్టు వార్త.

శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు

అఖిలభారత లాన్ టెన్నిస్ సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నిక

మద్రాసు, ఏప్రిల్ 11— అఖిలభారత లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షునిగా కేరళకు చెందిన కల్నల్ గోదావర్మతాడా ఎన్నికయ్యారు. నిన్న జరిగిన సంఘం వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

శ్రీ ఆర్. కె. ఖన్నా (ఢిల్లీ) సంఘం గౌరవ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

ఈ క్రిందివారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నికచేశారు.

ఉపాధ్యక్షులు : శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు (ఆంధ్రప్రదేశ్), శ్రీ డి. ఎమ్. జటావ్ (బొంబాయి), అమృతసర్ కె ఆర్. నాయర్ (సర్వీసెస్), శ్రీ హర్బన్స్‌సింగ్ (రైల్వేలు) శ్రీ కె కె. పిల్లా (మద్రాసు), గౌరవ కార్యదర్శి : శ్రీ ఆర్. కె. ఖన్నా, గౌరవ కోశాధికారి : శ్రీ బి.ఆర్. ఉపాధిపతి (మైసూరు)

ఇండియా సహకారంతో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో ఎలక్ట్రానిక్ పరికరాల ఫ్యాక్టరీ సంస్థాపితం కాగలదని బొంబాయి వార్త.

బాంగ్‌కాక్‌లో జరిగే ఆసియన్ గేమ్స్‌కు భారత టెన్నిస్ జట్టు

కార్యదర్శి శ్రీ ఖన్నా ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 11— బాంగ్‌కాక్‌లో వచ్చే డిసెంబర్‌లో జరుగనున్న అయిదవ ఆసియన్ గేమ్స్‌కు ఇండియా కూడా పటిష్టమగు టెన్నిస్ జట్టును పంపుతుందని అఖిలభారత లాన్ టెన్నిస్ సంఘం నూతన కార్యదర్శి శ్రీ ఆర్. కె ఖన్నా నిన్న పత్రికా విలేకరులకు తెలియజేశారు.

సెమీఫైనల్స్‌లో మలేసియాపై సింహళం జట్టు విజయాన్ని సాధించిన పక్షంలో తూర్పుమండలం ఫైనల్స్ పోటీలను మద్రాసులో ఈ నెల 23,24,25 తేదీలలో ఏర్పాటు చేయడానికి కార్యవర్గం నిర్ణయించినదని శ్రీ ఖన్నా వెల్లడించారు. అలాకాక మలేసియా గెలుపొందినట్టయితే ఫైనల్స్ పీనాంగ్‌లో జరుగుతాయని చెప్పారు.

వింబుల్డన్ పోటీలలో పాల్గొనడానికి ఇంగ్లండు, ఇతర దేశాలకు సీనియర్, జూనియర్ జట్టులను ఇండియా నుంచి పంపడానికి నిర్ణయించినట్టు శ్రీ ఖన్నా ప్రకటించారు.

కృష్ణన్, ప్రేమ్‌జిత్‌లాల్ జయదీప్ ముఖర్జీ ఎస్. మిశ్రాలు సీనియర్ జట్టులో వుండగలరని తెలుస్తున్నది.

జూనియర్ జట్టులో బోలారం, సి.టి.కె. దూపతి, ఆనంద్ అమృత్ రాజ్, జి. మిశ్రా లుండగలరని భావిస్తున్నారు.

మహిళా ఛాంపియన్ నిరూపావసంత్‌ను కూడా వింబుల్డన్ పోటీకి పంపడానికి అఖిలభారత లాన్ టెన్నిస్ సంఘం నిర్ణయించింది.

లేతులు [LATHES]

ర్యాలీ 6', 8', 10', 12' — నిర్మా 6', 8', 10', 12'
పట్టి 5' 6', 8', 10', 12', 14' — అల్‌పా 8', 10'

ఆర్. కె. పిల్లర్ టైపు డ్రిల్లింగు మెషిన్లు అన్నీ రెడీ స్టాకునుండి లభించును.

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు :

యునైటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్

(గ్రామ్స్ : "UNITED" ఫోన్ : 2005)

జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, విజయవాడ-1.

హెడ్ ఆఫీసు : సికింద్రాబాద్-3. — బ్రాంచి ఆఫీసు : మహారాణిపేట, విశాఖపట్టణం.

ఎల్. ఎల్. ఎ. లైబ్రరీలకు కొత్త పుస్తకాల కొనుగోలు

కృష్ణాజిల్లాలో రెండు లక్షల కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, ఏప్రిల్ 11—

కృష్ణా జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ సభ్యులు నిన్న ఇక్కడి కేంద్ర గ్రంథాలయంలో చైర్మన్ శ్రీ కలపాల సూర్యప్రకాశరావు అధ్యక్షతన సమావేశమై కొత్త పుస్తకాల కొనుగోలుకు రెండు లక్షల రూపాయలు కేటాయించారు.

1966-67 అంచనా బడ్జెట్‌ను పరిశీలించి ఆమోదించారు. లక్ష 80 వేలు ప్రారంభ నిల్వ, లైబ్రరీ సెస్ కింద రెండు లక్షల పది వేలు, 1965-66 ప్రభుత్వం గ్రాంట్ రెండు లక్షల పదివేలు, 1964-65 ప్రభుత్వం గ్రాంట్‌గా రావలసినది రు. 61,433. కేపిటల్‌లో భవన నిర్మాణానికి రు. 50 వేలు, డిపాజిట్లు పది వేలు మొత్తం ఆదాయం రు. 7,21,433 లు.

వర్తకులకు రు. 40 వేలు, జీతభత్యాలకు రెండు లక్షలు, పర్నిచర్‌కు రు. 20 వేలు, మొబైల్ వ్యాన్ ఫిలిం ప్రొజెక్టర్‌కు రు. 40 వేలు, విజయవాడలో నిర్మించనున్న టాగోర్ స్మారక గ్రంథాలయ భవనానికి, ఇతరాలకు లక్ష రూపాయలు ఇచ్చులుగా కేటాయించారు.

శ్రీ చలమలశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు వద్దవున్న సాంకేతిక గ్రంథాలను 15 వందల రూపాయలకు ఖరీదుచేసి కేంద్ర లైబ్రరీలో ఉంచడానికి తీర్మానించారు.

పేదూరులోవున్న బుక్ డిపాజిట్ కేంద్రాన్ని శాఖా గ్రంథాలయంగా మార్చడానికి నిర్ణయించారు. కొండపల్లి, నూజివీడు తాలూకాలోనిగోవవరంలో శాఖా గ్రంథాలయాలు స్థాపించడానికి, విజయవాడలో అదనంగా పంచార గ్రంథాలయాలను నెలకొల్పడానికి రెండు రిక్షా ట్రాలీ సర్వీస్‌లు ఆమోదించారు.

ధరవరలు

విజయవాడ, ఏప్రిల్ 11—

ధాన్యం ధరలు

అక్కుళ్ళు 75 కిగ్రా	29-25
కంబర్లు (కిచిడి)	35-25

బియ్యం ధరలు

కంబర్లు (కిచిడి) 100 కిగ్రా	76-02
అక్కుళ్లు	63-45

అపరాలు

కందులు కొత్తవి 100 కిగ్రా	77-50
మినుములు కొత్తవి	77-50
పెసలు కొత్తవి	90-00
శనగలు	121-11
వేడుశనగకాయ	126-26
వేడుశనగనూనె	386-00
వేడుశనగపప్పు	193-75

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	270-00
పాతవి	320-00
పాలకొల్లులో కొత్తవి	275-00
పాతవి	305-00
అమలాపురం పాతవి	300-00
కొత్తవి	250-00

బులియన్ మార్కెట్

ఔన్సు 1 కిలోగ్రామ్	385-00
.. 10 గ్రాములు	3-70

మద్రాసు మార్కెట్

ఓపెనింగ్

మద్రాస్, ఏప్రిల్ 11—

వేడుశనగనూనె	380-00
ఆముదం నూనె	290-00
వేడుశనగపిండి	40-00

విజ్ఞప్తి

సుప్రసిద్ధ వైద్యుడు డాక్టరు పి. రంగారావుగారు ద్రాక్షారామలో 30-3-66 తేదీన హృద్రోగమువలన తన 50 వ ఏట హఠాత్తుగా మరణించినారు. వీరల పాలిట కల్పతరువుగా నీయన అపార కీర్తి నార్జించినారు. ఈయన మరణమునకు భార్య, నలుగురు కుమారులు, ఒక కుమార్తె, పలువురు మిత్రులు శోకనిమగ్నులైనారు.

ద్రాక్షారామ, ది. 8-4-1966.



నిర్యాణం

నా తండ్రిగారైన తంగెళ్ల నాగేశ్వరరావుగారు [వ్యవస్థాపకులు : ది బొంబాయి ట్రేడింగ్ కంపెనీ] ఈ నెల 8 వ తేదీ ఉదయం 10-15 గంటకు వారి స్వగృహమందు "బొంబాయి మహల్" విజయవాడలో స్వర్గస్థులైనారని తెలియజేయుటకు మిక్కిలి విచారిస్తున్నాను. ఇట్లు,

తంగెళ్ల నాగేశ్వరరావుగారు — తంగెళ్ల పాండురంగశర్మ

JAYANTI నౌకావాహిని

నూనె రవాణా నౌకలు

	డిశంబరులో బస్తాల (ప్రమాణం)
యం.టి. ఆది జయంతి	33,015
యం.టి. విక్రమ్ జయంతి	54,816

సరుకుల రవాణా నౌకలు

యస్.యస్. నానక్ జయంతి	10,902
యస్.యస్. గోవింద్ జయంతి	10,690
యస్.యస్. ఆర్య జయంతి	10,521
యస్.యస్. శంకర జయంతి	10,503
యస్.యస్. బుద్ధ జయంతి	10,790
యస్.యస్. పార్వతి జయంతి	10,501
యస్.యస్. గార్గి జయంతి	10,521
యం.వి. రామ జయంతి	10,986
యం.వి. కృష్ణ జయంతి	11,050
యం.వి. గాంధి జయంతి	10,929
యం.వి. లక్ష్మి జయంతి	10,050
యం.వి. అశోక జయంతి	10,030

పెద్ద రవాణా నౌకలు

యం.వి. భరత జయంతి	33,254
యం.వి. గౌతమ జయంతి	33,287
యం.వి. అక్బర్ జయంతి	33,264
యం.వి. చంద్రగుప్త జయంతి	33,297
యం.వి. షాజహాన్ జయంతి	33,271
యం.వి. కనిష్క జయంతి	33,338
యం.వి. జేవరాయ జయంతి	33,284
యం.వి. సముద్రగుప్త జయంతి	33,257

నూనె/ముడి ఇనుము రవాణా నౌకలు

హల్ నెం. 171	21,000
హల్ నెం. 172	21,000
హల్ నెం. 173	21,000

JAYANTI షిప్పింగ్ కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు & రిజిస్టర్డ్ ఆఫీసు : 56, బోర్డ్‌బాగ్, న్యూఢిల్లీ-3.

ఇతరత్రా ఆఫీసులు : రహీమ్ మ్యాన్షన్, నెం. 1 & 2, వర్లీస్టోర్, బొంబాయి-1
4/5, బ్యాంక్‌షాల్ స్ట్రీట్, కలకత్తా-1.
63, నార్త్ బీచ్ రోడ్, మద్రాసు-1.

దేశం జీవనాడుల శక్తిపెంపుదల

Printed and Published by K. L. N. Prasad at Andhra Printer. Ltd., Vijayawada-2. Editor : Narla Venkateswara Rao